# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 02-04-2024 | సంపుటి: 17 | సంచిక: 23 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

**రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు**
**సిరిసిల్లలోనూ ఫోన్ ట్యాపింగ్**
**పోలీస్ కమిషనర్‌కు కేకే మహేందర్ రెడ్డి ఫిర్యాదు**



హైదరాబాద్,ఏప్రిల్1: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4 గా ఉన్న మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్

మిగతా 2లో..

## బిజెపి మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

**అందుకే కాంగ్రెస్‌లో చేరామన్న కడియం**



హనుమకొండ,ఏప్రిల్1: భాజపా మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలనే ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు. తన కుమార్తె కావ్యతో కలిసి

మిగతా 2లో..

# కాంగ్రెస్‌కు భారీ ఊరట..

## ఎన్నికల ముందు చర్యలు తీసుకోలేం..
## ఐటీ-శాఖ కీలక ప్రకటన



న్యూఢిల్లీ,ఏప్రిల్1:

కాంగ్రెస్ పార్టీకి ఆదాయ పన్ను శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. సార్వత్రిక ఎన్నికల ముందు పన్ను నోటీసులపై కాంగ్రెస్ పై ఎటువంటి చర్యలకు పాల్పడమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణను కూడా జులై కు వాయిదా వేయమని ఐటీ శాఖ కోర్టును కోరింది. ఐటీ శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట లభించింది. దాదాపు రూ.3,500 కోట్లకు పన్ను డిమాండ్ నోటిసులకు సంబంధించి ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి బలవంతపు చర్యలకు పాల్పడమని సుప్రీంకోర్టుకు ఐటీ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఈ నోటిసులపై కాంగ్రెస్ పార్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. దాన్ని జులై 24వ తేదీకి వాయిదా వేసింది.పన్ను డిమాండ్ల నోటీసులకు గాను కాంగ్రెస్ పార్టీ పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది.

మిగతా 12లో..

# సుదీర్ఘ కసరత్తు

తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు.

## ఖరారు కానున్న 4 కాంగ్రెస్ ఎంపి సీట్లు
## ఢిల్లీకి రేవంత్, భట్టి విక్రమార్క
## ఖమ్మంపై పలువురి నేతల పట్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్1:

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సిన నాలుగు ఎంపి స్థానాలు కాకరేపుతున్న వేళ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీ చేరుకున్నారు. సీట్లపై కాంగ్రెస్ అధిష్టనం కసరత్తు చేయనుంది. ఇకపోతే ఖమ్మం సీటులో పోటీ ఎక్కువగా ఉంది. ఇక్కడ మాకు కావల్సిందంటే.. మాకు కావాల్సిందేనంటూ బడా నేతలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే సందట్లో సడేమియాలాగా కొత్త వ్యక్తులు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి

మిగతా 2లో..



# విచారణ వాయిదా

## కవిత మధ్యంతర బెయిల్ పటిషన్..

**విచారణ నాలుగో తేదీకి వాయిదా**
**కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధింపు**
**లిక్కర్ కేసులో తీహార్ జైలుకు తరలింపు**



న్యూఢిల్లీ,ఏప్రిల్1:

దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం

మిగతా 12లో..

## జ్ఞానవాపీ ప్రాంగణంలో పూజలు చేసుకోవచ్చు

**హిందూ పూజల కొనసాగింపునకు సుప్రీం అనుమతి**

న్యూఢిల్లీ,ఏప్రిల్1: వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయంలోని దక్షిణ సెల్లార్‌లో హిందువులు నిర్వహిస్తున్న పూజలను నిలిపివేయడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జ్ఞానవాపి ప్రాంగణంలో హిందువులు, ముస్లింలు చేసే పూజలపై స్టేటస్ కో ఉంచాలని కోర్టు ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు కమిటీ పిటిషన్‌పై ఏప్రిల్ 30లోగా

మిగతా 12లో..

## ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన కేసీఆర్

**పంటల బీమా అమలుచేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ**
**అబద్దాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లిన కేసీఆర్**
**కరువు వచ్చిందే బిఆర్ఎస్ పాలనలోనే అన్న ఉత్తమ్**




హైదరాబాద్,ఏప్రిల్1:

కెసిఆర్ హయాంలో ఇరిగేషన్ రంగం సర్వనాశనం అయ్యిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ రంగంలో కేసీఆర్ చేసిన దోపిడీ దేశంలో ఎవరూ చేయలేదన్నారు. జనగామ, సూర్యపేట జిల్లాలో కేసీఆర్ పర్యటించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

మిగతా 12లో..

## కరెంట్ సమస్యపై
# కట్టుకథలు



**కేసీఆర్ దిగజారుడు రాజకీయాలు**

పదేళ్ళ సిఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా?
రాష్ట్రాన్ని సర్వనాశనంచేసి ఎలా మాట్లాడుతారు
అప్పులకుప్పగా మార్చి అభివృద్ధి అంటే నమ్మాలా
యాదాద్రి పవర్‌ప్లాంట్ అంగీకారం కాకున్నా నిర్మాణమా?

**కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క**

న్యూఢిల్లీ,ఏప్రిల్1:

పదేళ్ళ ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడుతున్నారని సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలేపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్ల సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్దాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యబట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా

మిగతా 2లో..

## 30 ప్రాంతాలకు చైనా పేర్లు

**అరుణాచల్ ప్రదేశ్‌పై డ్రాగన్ మరో కుట్ర**

అరుణాచల్‌ప్రదేశ్,ఏప్రిల్1:

చైనా తన వక్రబుద్ధిని మరోసారి చాటుకుంది. అరుణాచల్ ప్రదేశ్ పై మరో వివాదాన్ని రేపింది. ఆ రాష్ట్రంలోని 30 ప్రాంతాలు తమ దేశంలో భాగంగా పేర్కొంది. వాటికి పేర్లు కూడా పెట్టేసింది. వాస్తవాధీన రేఖ వెంబడి నిత్యం డ్రాగన్ వివాదాలను రేపుతోంది. చైనా ప్రభుత్వం అరుణాచల్ ప్రదేశ్ లోని

మిగతా 12లో..

## ఇమ్రాన్‌ఖాన్‌కు బెయిల్ మంజూరు

**14 ఏళ్ల జైలు శిక్షను రద్దుచేస్తూ నిర్ణయం**

ఇస్లామాబాద్,ఏప్రిల్1:

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సోమవారం బిగ్ రిలీఫ్ లభించింది. ప్రభుత్వ ఖజానా (తోషాఖానా) అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీకి విధించిన శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు

మిగతా 12లో..



## కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను
# పోల్చుకోండి

**దేశంల ఎంతగా పురోగమించిందో గమనించండి**

మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి
ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్1:

గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. మోడీ వచ్చాక 500 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. మహిళలకు 33 శాతం కోటా ఇచ్చారని, హైవేలు నిర్మించారని, వ్యవసాయ వృద్ధికి సాయమందించారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనేక అంశాలపై మాట్లాడారు. వారు పేదలకు

మిగతా 12లో..



## మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా

**సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలుతో ఈసీ నిర్ణయం**

న్యూఢిల్లీ,ఏప్రిల్1: హబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ సోమవారం ఆదేశించింది. కాగా మార్చి 28న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మంగళవారం కౌంటింగ్ జరగాల్సి ఉండగా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జూన్ 2న కౌంటింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. కాగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేసి కల్వకుర్తి అసెంబ్లీ బరిలో నిలిచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఖాళీ ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీ బరిలో నిలిచారు. మంగళవారం(ఏప్రిల్ 2) తాడో పేడో తేల్చుకుందాం అని ఎదురుచూసిన ఇరు అభ్యర్థులకు నిరాశ మిగిలింది. విజయం ఎవరిది అని తేలాలంటే మరో రెండు నెలలు ఆగాల్సిందే.

# సంపాదకీయం

## ఫోన్ ట్యాపింగ్‌లు.. డబ్బుల పంపిణీ ప్రకంపనలు !

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ లాగితే అనేక విషయాలు బయట పడుతున్నాయి. ఇందులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల్లో డబ్బుల పంపిణీ జరిగినట్లు తాజాగా గుర్తించారు.ఎన్నికల్లో గెలవడానికి, విపక్షాలను నిలవురించడానికి ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో గమనించవచ్చు. నిజంగా ఇంత దారుణం జరగడం క్షమించరాని నేరంగా పరిగణించాలి. ఎన్నిక ల్లో గెలవడం కోసం పోలీసులను ఉపయోగించుకుని బయటపడుతన్నామన్న ధీమాతో ఉన్నప్పటికీ ప్రజలు ఇచ్చిన సాక్‌తో కెసిఆర్ మైండ్ బ్లాక్ అయ్యింది. ఎపిలోనూ ఇంతకాలం ఇదే తరహాలో వ్యవహారం నడిచిందని తెలుస్తోంది. అక్కడా ప్రభుత్వం మారితేనే అసలురంగు బయటపడుతుంది. గతంలో వైఎస్ హయాంలో 108 వాహనాల్లో డబ్బుల సరఫరా జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడేమో పోలీసుల సమక్షంలోనే ఇలా డబ్బుల చేరవేత జరిగిందన్న ఆరోపణలు రావడం దుర్మార్గమైన కిరాతక చర్యగా చూడాలి. ప్రజలకోసం అని బయలుదేరి రైతులను పరామర్శించేందుకు వెళ్లిన కెసిఆర్ హుంకరింపులు చూస్తే సాధారణ తెలంగాణ వాసులు గుండెలు మండుతున్నాయి. ఆయనలో ఉన్న అసహనం బయట పడుతుంది. ఇన్ని అవకతవకలు బయటపడుతున్నా ఒక్కమాట కూడా మాట్లాడకుండా, ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేయడం..దొంగేదొంగ అన్నట్లుగా ఉంది. ఇంతకాలం కెటిఆర్, హరీష్ రావు, కవితలు మాత్రమే ఇలా అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా తన అక్కసును వెళ్లగక్కు తున్నారని అర్థం అయ్యింది. అధికారం పోవడంతో కెసిఆర్ రంకెలు వేస్తున్నారు. కెసిఆర్ హయాంలో సిట్ అధికారులు ఎంత అరాచకంగా వ్యవహరించారో ఇప్పుడు తెలంగాణ పోలీసుల విచారణలో బయట పడుతుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. కొంతమంది అధికారులు ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు తాము పోలీస్ అధికారులం అన్న విషయం విస్మరించి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకంటే అధ్వానంగా డబ్బులను కూడా పంచారన్న విషయం చూస్తుంటే ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విచారణ సమయంలో ఇప్పుడు అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారుల్లో అత్యధికులు కెసిఆర్ సామాజిక వర్గానికి చెందినవారు కావడం కూడా కులగజ్జితో ఎంతకు తెగించారన్న విషయం మరింత ఆగ్రహం కలిగిస్తోంది. అంటే కులరక్కసి ఎంతగా పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు. ఒకే సామాజిక వర్గానికి చెందిన కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడితనంతో తెలంగాణను గుప్పిట పెట్టుకుని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారన్నది ప్రజలకు తెలిసి వస్తోంది. ఇప్పుడు పలువురుని ప్రశ్నిస్తే మా ఫోన్లు కూడా ట్యాపింగ్‌లో ఉన్నాయిని చెబుతున్నారు. ఏకంగా ఓ బిల్డర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసి తనను బెదరించి కోట్లు కొల్లగొట్టారని ఆరోపించాడు. ఇప్పుడా విషయంలోనూ విచారణ సాగుతోంది. కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగాక ...స్వేచ్ఛ వచ్చింది.. ఫోన్లు మాట్లాడే స్వేచ్ఛను పొందామని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పడం చూస్తే వీటి ఆగడాలు ఎంతగా మితిమీరి పోయాయో గమనించవచ్చు. ఎపిలోనూ ఇలాంటి తతంగమే జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. టిడిపి ఈ విషయంలో ఆరోపణలు చేస్తూనే ఉంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ అన్నది ఒకే తరహాలో సాగిందని అర్థం చేసుకోవచ్చు. ఇరువురు ప్రభుత్వాధినేతలు కూడ బలుక్కుని చేశారని అనిపిస్తోంది. ఇకపోతే తమ ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయి, దీంతో తమ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారని పిసిసి చీఫ్‌గ ఆఉన్న సమయంలో రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. నాటి ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు పేరు చెప్పి గట్టి హెచ్చరికుల చేశారు. ఈ క్రమంలో ఆనాటి ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారిగా భావిస్తున్న టి.ప్రభాకర్‌రావు పోలీసుల ఎదుట లొంగి పోనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు.. దర్యాప్తులో ప్రభాకర్‌రావు చెప్పినట్లు చేశాం అంటూ వాంగ్మూలం ఇవ్వడంతో అన్ని వేళ్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ వైపే చూపుతున్నాయి. దాంతో ప్రభాకర్‌రావు అమెరికా నుంచి తిరుగు ప్రయాణ మయ్యారనే సంకేతాలు వస్తున్నాయి. గత ప్రభుత్వం చెప్పింది మేం చేశాం ప్రభాకర్ రావు ఇప్పటికే ఓ పోలీస్ అధికారితో వ్యాఖ్యానించారనే విషయం తెలిసిందే..!మొత్తంగా టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు దర్యాప్తులో చెబుతున్న విషయాలు విస్తు గొలిపేవిగా ఉన్నాయి. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా వారు ఏం చేశారో కూడా విచారణ సందర్భంగా నిందితులైన అధికారులు చెప్పుకొచ్చారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీలు నగదు తరలించకుండా కట్టడి చేయడంతోపాటు అధికార పార్టీకి చెందిన నగదును పోలీసు వాహనాల్లో తరలించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొందరు అధికారులు తమ పరిమితిని అతిక్రమించి వ్యవహరిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేపు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారితే అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులపై టెలిగ్రాఫ్ చట్టం ప్రయోగించాలని తెలంగాణ పోలీసులు నిర్ణయించుకొని న్యాయస్థానం అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతిస్తే నిందితులపైన టెలిగ్రాఫ్ చట్టం కింద కేసు పెడతారు. అప్పుడు విచారణలో నేరం రుజువైతే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. మొత్తంగా కేసీఆర్ ప్రభుత్వం ఎంత అడ్డగోలుగా వ్యవహరించిందో తెలిపే సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. వీటన్నిటి పైనా విచారణ చేయించి కఠినంగ ఆశిక్షిస్తే తప్ప అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలు చేసిన ఆగడాలకు అడ్డుకట్టవేయలేం. ఇలాంటి నేతలను గుర్తించి ప్రజలు వారిని దూరం పెట్టాలి. ఇలాంటి వారిని ఆదరిస్తే నష్టపోయేది ప్రజలే అని తెలుసుకోవాలి.

# కరెంట్ సమస్యపై కట్టుకథలు

మొదటిపేజీ తరువాయి..

ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ఎ÷-లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమిషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను




పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు.

## బిజెపి మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీలో చేరినట్లు కడియం తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మరోసారి మోసం చేసేందుకే భారాస అధినేత కేసీఆర్ వస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ఆయనకు ఏటీఎంలా మారిందన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చిన కరవుకు గత ప్రభుత్వమే కారణమన్నారు. ఆ పార్టీ నేతలు ధర్నా చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

## ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..

రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాలతోనే భవ్య సిమెంట్ ఓనర్ ఆనంద్ ప్రసాద్ నుంచి రూ. 70 లక్షలు సీజ్ చేశామని రాధాకిషన్ రావు వెల్లడించారు. అటు దుబ్బాక ఎన్నికల సమయంలో రఘునందన్ రావు, ఆయన బంధువుల నుంచి రూ. కోటి సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇక మునుగోడు బై పోల్ సమయంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అనుచరుల వద్ద రూ. 3.50 కోట్లు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారు. ప్రణీత్‌రావు



సమాచారం ఇవ్వడంతోనే నగదు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హైదరాబాద్ కమిషనర్‌ను కలిసి కాంగ్రెస్ సీనియర్ నేత కేకే మహేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. బషీర్ బాగ్ ఓల్డ్ సీపీ ఆఫీస్ లో సీపీని కలిసి ఆధారాలు సమర్పించారు. సిరిసిల్లలో వార్ రూం ఏర్పాటు చేసి ఫోన్లు ట్యాప్ చేశారని కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల వార్ రూం ఏర్పాటు వెనక కేసీఆర్,కేటీఆర్ హస్తం ఉందన్నారు కేకే మహేందర్ రెడ్డి. తన ఫోన్ తో పాటు.. మిగతా పార్టీనేతల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు కేకే మహేందర్ రెడ్డి.కేకే మహేందర్ రెడ్డి వెంట..మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

### రాజకీయ స్వార్థం కోసం

# పెన్షనర్ల పొట్టకొట్టారు

## సొంత మనుషులకు నిధులన్నీ కట్టబెట్టిన జగన్

## ఎన్నికల ముందు ఖజానా ఖాళీచేసి వెళ్లిన జగన్

## టిడిపి నేతలు క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలి

## బూత్‌లెవల్ కార్యకర్తలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

అమరావతి,ఏప్రిల్1 : రాజకీయ స్వార్థం కోసం సీఎం జగన్ పెన్షనర్ల పొట్టకొట్టారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. అధికారం నుంచి దిగిపోతూ కూడా జగన్ పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.కూటమి అధికారంలోకి రాగానే రూ.4 వేల పింఛన్ నేతలకు దిశానిర్దేశర చేశారు. వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఒకవేళ పెన్షన్ ఇవ్వకపోతే ఈ నెల నుంచే రూ. 4000 చొప్పున టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. పెన్షన్ల వ్యవహారాన్ని



ఇస్తామని పునరుద్ఘాటించారు. తెదేపా నేతలు, బూత్ లెవల్ కార్యకర్తలతో సోమవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ రెండు నెలలు ఎవరికైనా పింఛన్ అందకపోతే.. అది కూడా కలిపి ఇస్తామని హామీ ఇచ్చారు. పేదలకు పింఛన్ ఇప్పించే వరకు తెదేపా నేతలు రాజీ పడొద్దన్నారు. కలెక్టర్లను కలిసి పింఛన్ ఇళ్ల వద్దే అందేలా చూడాలన్నారు. ప్రజాక్షేత్రంలో జగన్‌ను దోషిగా నిలబెట్టాలి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత జగన్ రూ.13 వేల కోట్లు గుత్తేదారులకు దోచిపెట్టారు. 15 రోజుల్లో ఎవరెవరికి ఎంత బిల్లులు ఇచ్చారో ప్రకటించాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం. తటస్థంగా పనిచేసే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. వాలంటీర్లకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో మెరుగైన జీతం వచ్చేలా చేస్తాం' అని చంద్రబాబు తెలిపారు. వలంటీర్లవిషయంలో తాము స్పష్టంగా ఉన్నామని.. వారికి ఎలాంటి అన్యాయం జరగదని చంద్రబాబునాయుడు అన్నారు. వలంటీర్లను వైసీపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్నారనే కారణంతో కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందని తెలిపారు. పెన్షన్లు పంపిణీ చేయొద్దని తాము ఎవరినీ కోరలేదని.. కేంద్ర ఎన్నికల సంఘం కూడా అలా చేయలేదని అన్నారు. ఏపీలో మొత్తం 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని.. వారి ద్వారా ఒక్క రోజులో ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వం వారి సేవలను ఎందుకు వినియోగించుకోట్లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బులు.. సొంత కాంట్రాక్టర్లకు జగన్ ఇచ్చారని మండిపడ్డారు. ఖజానా ఖాళీ చేసి వైసీపీ ప్రభుత్వం పెన్షన్ ఇవ్వలేకపోయిందన్నారు. ఆ నెపాన్ని తమపై, ఎన్నికల సంఘంపై కుట్రపూరితంగా నెడుతోందని ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి మద్దతిచ్చే కొంతమంది వలంటీర్లపై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో వలంటీర్లు తప్పులు చేస్తే కేసులు పెట్టే అవకాశం ఉందని.. వాళ్లూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగన్ రాజకీయ క్రీడలో వలంటీర్ల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్, ఎన్నికలల్లో అవలంభించాల్సిన వ్యూహాలు ప్రతి వ్యూహాలపై వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పెన్షన్ ప్రతి ఒక్కరికీ అందేలాగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. వలంటరీ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కేడర్‌కు సూచించారు. 'ప్రజాగళం' సభల స్పందన చూస్తుంటే టీడీపీ, మిత్రపక్షాల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలనే బలమైన భావన, కసి ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డికి ఆయన ఓటమి తథ్యమైందని గ్రహించారని అన్నారు. అందుకే టీడీపీపై ఫేక్ ప్రచారాలు, కుట్రలకు తెరదీశారని మండిపడ్డారు. పెన్షన్లపై అబద్దాలు, తప్పుడు ప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శనంగా ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దనే పెన్షన్ అందించే విషయంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని మండిపడ్డారు. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.తన రాజకీయ లబ్ధి కోసం నడి వేసవిలో వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ ఇవ్వకుండా జగన్ వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఇంటింటికీ పెన్షన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైసీపీ ప్రభుత్వ కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని టీడీపీ కేడర్‌కు సూచించారు. తన రాజకీయ లబ్ధి కోసం బాబాయి వివేకానందారెడ్డిని జగన్ చంపించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం ఇలాంటి చాలా కుట్రలకు జగన్ తెరలేపారని విమర్శించారు. తజగన్ ప్రభుత్వం గత 15 రోజుల్లో ఎవరెవరికి బిల్లులు ఇచ్చిందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. మే 13వ తేదీ తర్వాత ప్రభుత్వ ఖజానాను మాయం చేసి తన కాంట్రాక్టర్లకు కట్టబెట్టేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇచ్చే డబ్బుల విషయంలో మాత్రం జగన్ నాటకాలు అడుతున్నారన్నారు. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని చంద్రబాబు కోరారు.

# సుదీర్ఘ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో పాటు షానవాజ్ తుబసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

## ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### బాణాసంచా గోదాములో భారీ పేలుడు.. శిథిలాల కింద చిక్కుకున్న పలువురు!

ఇస్లాంగర్,ఏప్రిల్1: ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇస్లాంగర్ పట్టణంలోని బాణాసంచా గోదాములో పేలుడు సంభవించింది. దీంతో రెండంతస్తుల ఇల్లు కుప్పకూలింది. ఘటన జరిగిన సమయంలో ఇంట్లో భర్త, భార్య, ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు ఉన్నారు. వారంతా శిథిలాల కింద కూరుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు రెస్క్యూ టీమ్ సహాయంతో అక్కడికి చేరుకుని శిథిలాల నుంచి భర్త, బిడ్డను సురక్షితంగా బయటకు తీయగా,



భార్య, చిన్నారి సహా ముగ్గురు వ్యక్తులు శిథిలాల కిందే చిక్కుకుపోయారు. అయితే.. వారిని రక్షించేందుకు శరవేగంగా సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇస్లాంనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మొహాలీ పట్టణంలో ఈ ప్రమాదం జరిగింది. పట్టణానికి చెందిన అక్తర్ తన ఇంటి మొదటి అంతస్తులో పటాకుల గోదాం పెట్టాడు. కుటుంబం మొత్తం రెండో అంతస్తులో ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్నం పటాకుల గోదాములో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో.. రెండంతస్తుల ఇల్లు కూలిపోయింది. పేలుడు శబ్దం విన్న చుట్టుపక్కల వారు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్‌ను పిలిపించారు. సంఘటనా స్థలంలో రెస్క్యూ ప్రారంభించిన తర్వాత, అక్తర్ మరియు అతని పిల్లలలో ఒకరిని సురక్షితంగా బయటకు తీశారు. అతని భార్య మరియు ఒక బిడ్డతో సహా ముగ్గురు వ్యక్తులు ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ ప్రయత్నిస్తోంది.

# మార్చిలో జీఎస్టీ వసూళ్లలో రికార్డు

## రూ. 1.78 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు

న్యూఢిల్లీ,ఏప్రిల్1: దేశంలో మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన వస్తు సేవల పన్నురికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. వ్యాట్ స్థానంలో తీసుకురాబడిన జీఎస్టీ ఊహించిన దానికంటే మెరుగైన పనితీరును కనబరుస్తోంది. మార్చిలో రూ. 1.78 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్రం వెల్లడించింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 11.5 శాతం ఎక్కువ. ఇది ఇప్పటి వరకు రెండవ అత్యధిక వసూళ్లు కావటం గమనార్హం. గరిష్టంగా ఫిబ్రవరిలో 12.5 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీలో వృద్ధి (17.6%) నమోదు కావడం వల్ల కలెక్షన్లు పెరిగాయని కేంద్రం తెలిపింది. ఇదే క్రమంలో జీఎస్టీ రీఫండ్స్ రూ.1.65 లక్షల కోట్లుగా నిలిచాయి. %ఖీ%24లో జీఎస్టీ కలెక్షన్లు అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11.7% పెరిగి రూ.20.14లక్షల కోట్లు వచ్చినట్లు తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సగటు నెలవారీ వసూళ్లు రూ.1.68 లక్షల కోట్లుగా నిలిచాయి. మునుపటి సంవత్సరం సగటు జీఎస్టీ వసూళ్లు రూ.1.5 లక్షల కోట్లను అధిగమించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి నాటికి తిరిగి చెల్లింపుల %+టు% రాబడి నికర రూ.18.01 లక్షల కోట్లు, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 13.4% వృద్ధి.



## సబ్ జూనియర్ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో
# స్వర్ణాన్ని సాధించిన తెలంగాణ బాలికల జట్టు

### జాతీయస్థాయిలో మెరిసిన జిల్లా క్రీడాకారులు




నేరడిగొండ ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి ) :



ఇటీవల జరిగిన మహారాష్ట్ర లోని ఔరాంగబాద్ డివి జన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 36 వ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాల బాలికల జాతీయస్థాయి ఛాంపియన్షిప్ 23-24 పోటీలలో తెలంగాణ జట్టు పంజాబ్ పై 3-1 రన్ల తేడా తో గెలుపొంది, జాతీయస్థాయిలో ఛాంపి యన్ గా నిలిచారని, సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మె ల్యే అనిల్ జాదవ్, ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగా ధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ జట్టు లో ఆదిలా బాద్ జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారిణిలు ప్రతినిత్యం వహించారు, నేరడిగొండ జెడ్ పి హెచ్ ఎస్ లో 8 వ తరగతి చదువుతున్నా మంకాని అరుషి, కేజీబీవీ కి చెందిన శ్రీలేఖ, హర్షిత, 8 వ తరగతి, క్రీడాకారులు తెలంగాణ జట్టు తరుపున ఆడి విజయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని కోచ్ వొరగంటి అఖిల పేర్కొన్నారు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాట్లాడుతూ క్రీడాకారులు సాధించిన విజ యానికి అభినందనలు తెలుపుతూ రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో దేశం తరపున ఆడాలని క్రీడా కారులను కొనియాడారు, ఈ సందర్భంగా క్రీడాకారుల విజయం పట్ల జిల్లా తరఫున ఆడిన క్రీడాకారులను ఉపాధ్యక్షులు గోడం జ్యోతిరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు మోహన్, నాగరాజ్, రాదేశ్యం, పి ఈ టి కవిత, స్నేహ లు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల వేతనాలను 300 రూపాయలకు పెంచి
# చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వం

నిర్మల్ ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి )



ఉపాధి హామీ కూలీల రోజువారి వేతనం 272 రూపాయలు ఉండగా 28 రూపా య లు మాత్రమే పెంచి 300 రూపాయల తోౖబ తకండి అంటున్న కేంద్ర ప్రభుత్వం. పార్ల మెంట్ ఎన్నికల సందర్భంగా 300 రూపా యలకు పెంచి కూలీలను పండగ చేసుకో మంటున్నా నరేంద్ర మోడీ సర్కార్. పెరుగుతున్న ధరల కనుగొనంగా ఉపాధి హామీ కూలీల వేతనాన్ని 600 రూపాయలకు పెంచాలని సంవత్సరానికి ?200 రోజులు పని దినాలు కల్పించాలని గడ్డపార తట్టా పారా కొనుగోలు చేసి ఇవ్వాలని వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన కుమార్ డిమాండ్ చేశారు . ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాల ను నాలుగు నెలలు చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం నరకయాతని పెట్టింది నేటికీ టెక్నికల్ అసిస్టెంట్ల వేతనాలను చెల్లించలేదు ఉద్యోగులైన ఉపాధ్యాయుని పథకము నుంచి వైదొలుగుతారని నరేంద్ర మోడీ సర్కార్ కుట్ర చేస్తుంది ఉపాధి హామీ కూలీల వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది ఉపాధి హామీ కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట వ్యవసాయ కార్మిక సం ఘం నాయకులు సందర్శించి కూలీల సమస్య లను అడిగి తెలు సుకుని ఆ సమస్యలపై పోరాటం చేయాల న్నారు . ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బర్కుంట గంగారం, చందుల సాయికిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్
# చెల్లించకపోవడం దారుణం

### (ఏ.ఐ.ఎస్.బి)జిల్లా నాయకులు కనుకుంట్ల సన్నీ గౌడ్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01, (ప్రజాజ్యోతి):



తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ చెల్లించక పోవడం దారణమని అఖిల భారత విద్యార్థి బ్లా క్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా నాయకులు కనుకుంట్ల సన్నీ గౌడ్ అన్నా రు. సోమవారం రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో స్టేడి యంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 7800 కోట్ల పైచిలుకల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయం బర్స్మెంట్స్ ఉన్నాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదా లకు విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్స రం ప్రారంభించడానికి ముందే విద్యార్థులకు చెల్లిం చాల్సిన స్కాలర్షిప్స్ ఫీజులు ఎంగేజ్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతు న్నారని అన్నారు. బడ్జెట్ కళాశాలలు మూసివేత దిశగా వెళ్తున్నాయన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా పాలసీలు రూపొందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల కార్యదర్శి యువరాజ్, రామకృ ష్ణాపూర్ పట్టణ కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి : ఎస్ ఎఫ్ఐ



నిర్మల్ ఏప్రిల్ ఒకటి ( ప్రజాజ్యోతి )



అట్టహాసంగా నిర్మల్ 4వ జిల్లా మహాసభ సోమవారం రోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ ఎఫ్ఐ ) జిల్లా మహాసభ ప్రజాసంఘాల ఆఫీస్ లో ఎస్ఎఫ్ఐ 4 గవ జిల్లా మహాసభలు నిర్వహించు కోవ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కన్వీ నర్ రాచకొండ విఘ్నేష్ , మాజీ ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ధ్వంసం చేస్తుందని అన్నారు. కేంద్రం తీసుక వచ్చిన నూతన జాతీయ వి ద్యా విధానం రద్దు చేయాలని డిమా ండ్ చేశారు. అదే విధంగా నిర్మల్ జిల్లా ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చా లని అని అన్నారు.అదే విధంగా బాసర ఐఐఐటీ అధిక నిధుల తో బడ్జెట్ నీ అందించలని అన్నారు.ఈ మహా సభ లో భవిష్యత్తు కర్తవ్యాలను రూ పొందించామని భవిష్యత్తు లో ఉద్యమాలను నిర్వహి స్తాం అని అన్నారు. నూతన జిల్లా కమిటీ 11మంది తో ఎన్నిక కావడం జరి గింది. నూతన జిల్లా అధ్యక్షులు గా నవీన్, జిల్లా కార్య దర్శి గా దిగంబర్ జిల్లా ఉపాధ్యక్షులు గా పరమేష్, నితి న్, నీరజా, జిల్లా సహాయ కార్యదర్శి లునితిన్,చంద్ర కాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న కార్మికునికి ఘన సన్మానం



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :

ఆర్కేపీ ఓసిలో సిఓపి గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న కాసర్ల రాజిరెడ్డిని సోమవారం ఏఐటియుసి యూని యన్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సంద ర్భంగా బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు మాట్లాడు తూ, రాజిరె డ్డి ఉద్యోగరీత్యా ఎంతో బాధ్యతతో రక్షణతో పని చేశారని, తోటి ఉద్యోగులు అయనను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. తన శేష జీవితం ఎంతో సంతోషంగా సాగాలని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి ఆర్కేపీ బ్రాంచ్ కార్యదర్శి ఆంజ నేయులు, యూనియన్ నాయకులు పుష్పరాజ్, రాజేశ్వరరావు, మిట్ట పోషం, బాలరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యూని యన్ కార్యవర్గం తది పాల్గొన్నారు.

### కార్మికులకు మజ్జిగ పంపిణీ



ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మి కుల ఆరోగ్యం దృష్ట్యా సోమవారం రామకృష్ణాపూర్ ఓసీలో కార్మికులకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు నుండి ప్రతిరోజు మజ్జిగ ప్యాకెట్లు కార్మికు లకు అందు బాటులో ఉంటాయని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కె పి ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, గని మేనేజర్ సుధీర్, ఆర్కెపి ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# రక్షణ సూత్రాలు పాటించాలి



మందమర్రి , ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి) :

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి ప్రధాన లక్ష్యమని ఉద్యోగులు అధికా రులు విధి నిర్వహణలో విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ పని చేయా లని కేకే 5 గని మేనేజర్ అల్లావుద్దీన్ అన్నారు. సోమవారం గని పై అధికారులను ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను గనికి నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యం లో 98 శాతం సాధించడం జరిగిందన్నారు. పని చేసేటప్పుడు సురక్షి తంగా ఉన్నప్పటికీ జాగ్రత్తలు తప్పనిసరి అని దీనివల్ల ప్రమాదాలు



జరిగే అవకాశాలు ఉండవన్నారు. ప్రమాద రహిత ఉత్పత్తే ప్రధాన లక్ష్యం అని అన్నారు. విధి నిర్వహణలో తొందరపాటు చర్యలు మంచివి కావని చెప్పారు. ప్రతిరోజు రక్షణ అనేది అధికారి ఉద్యోగి ప్రథమ కర్త వ్యం అని అన్నారు. గనులలో ప్రమాదాల నివారణకు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించి అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రమాదాల నివారణకు పాటుపడుతుందన్నారు. అనంతరం కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ గని రక్షణ అధికారి రమేష్ అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్ సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్ బ్రాంచ్ సహకార కార్యదర్శి శ్రీనివాస్ ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ పాల్గొన్నారు.

# కార్మికులను అభినందించిన ఏఐటీయూసీ నాయకులు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01,(ప్రజాజ్యోతి) :



ఆర్కేపి సిహెచ్పికి ఇచ్చిన 22 లక్షల లక్ష్యాన్ని వారం రోజుల ముందుగానే అధికమించిన ందు కు గాను సిహెచ్పి ఫిట్ సెక్రటరీ రామకృష్ణ ను, సిహెచ్పీ కార్మికులను ఏఐటీయుసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా అక్బర్ అలీ మాట్లాడు తూ చివరి సంవత్సరం లక్ష్యాలను సాధించడానికి కష్టపడ్డ కార్మికుల మాదిరిగానే, ఈ సంవత్సరం పూర్తి రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన ందుకు గాను కష్టపడ్డ కార్మికులందరికీ నిరాశ పరచకుండా బహుమతులు అందజేయాలని అన్నారు.సిహెచ్పిలో ప్లేడేలు కార్మికులందరికీ సమా నంగా రావట్లేదని కార్మికులు వాపోతు న్నారని ప్లేడెలు అందరికి సమానంగా వర్తించేట ట్లు యాజమాన్యం దృష్టి సారించాలని, నీటి సమస్యను పరిష్కరిం చాలని కోరారు. కార్మికులు రక్షణతో కూడిన రవాణా చేయాలని 2018 లో ఆరు రేకులతో రికార్డు సృష్టించిన సీఎస్పీ కార్మి కులు 2024 వ సంవత్సరంలో ఏడు రేకులు ఉత్పత్తి చేసి ఆ రికార్డును వారె తిరగరాసారని అన్నారు. సమిష్టి కృషితో సమయస్ఫూర్తితో పని చేసి ఈ సంవత్సరం సిహెచ్పి కి ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించినందుకు గాను వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు సీతారామారావు, కృష్ణస్వామి, చొప్పదండి స్వామి, మేడ సంపత్, మండల శ్రీనివాస్, జయ శ్రీనివాస్, ఓం ప్రకాష్, ఆవుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా కబడ్డీ పోటీలకు మందమర్రి ఏరియా క్రీడాకారుడు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01,(ప్రజాజ్యోతి):



ఏప్రిల్ 4,5,6న ఉత్తర ప్రదేశ్ ఎన్సీఎల్లో జరగబోవు కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలకు సింగరేణి జట్టు తరఫునుండి మందమర్రి ఏరియా కు చెందిన ఏ రవికుమార్ శాంపిలింగ్ మజ్దూర్ సిహెచ్పి రామకృష్ణాపూర్, ఎంపిక య్యారు. ఈ సందర్భంగా మంద మర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలో మంచి ఆటతీరు కనబరిచి కంపెనీకి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.

# అభివృద్ధి పనులకు అడ్డుగా హస్తం

- లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చెన్నూరు ఎమ్మెల్యే దుశ్చర్య
- గత ప్రభుత్వ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను నిలిపివేత
- పూర్తి అయిన ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఏర్పాటు చేసిన శిలాపలకాల తొలగింపు
- ఓట్ల కోసం అభివృద్ధి పనులను అడ్డుకుంటారా అంటూ స్థానికుల విమర్శలు

ప్రజాజ్యోతి ఏప్రిల్ 01(చెన్నూరు)



లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గ్రహణం పట్టింది. ఇంటిగ్రేడెడ్ మార్కెట్, రోడ్డు వెడల్పు పనులు, మినీ స్టేడియం వంటి పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిపివేయడమే కాకుండా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రతిష్టాత్మకంగా భావించి పూర్తి చేసిన యాభై పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాపలకాన్ని తొలగించడం స్థానికంగా చర్చనీయంశంగా మారింది. లోక్ సభ ఎన్నికల వేళ గత ప్రభు త్వ హయాంలో మొదలైన అభివృద్ధి పనులు పూర్తయితే ఎక్కడ తమకు ఓటు బ్యాంకు తగ్గుతుందో అనే ఆందోళనతో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే 70 శాతం నిర్మించిన ఇంటిగ్రే డెడ్ మార్కెట్ భవన నిర్మాణం పూర్తయితే వేల మంది వ్యాపారులకు ఉపాధి మెరుగు పడుతుందని భావించిన వారి ఆశలపై నీళ్లు జల్లినట్లు కాగా, అసం పూర్తిగా మిగిలిన మినీ స్టేడియం క్రీడాకారులకు అందని ద్రాక్షగా మిగిలి పోయింది. మాజీ ఎమ్మెల్యే కృషి ఫలితంగా నాలుగు మండలాలకు నేడు మెరుగైన వైద్య సదుపాయాలు యాభై పడకల ఆసు పత్రి రూపంలో అందుబాటులోకి తీసుకురాగా, ఆసు పత్రి ఎదుట ఏర్పాటు చేసిన శిలాపల కాన్ని సైతం తొలగించడం పలు వివాదాలకు తావిస్తోంది. ఇప్పటి ఎమ్మెల్యే గడ్డం వివేక్ అధికారంలోకి వచ్చి నేటికీ నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ చెప్పుకోదగ్గ పనులేవి చేయకపోగా, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా భరిలో నిలిచిన ఆయన కుమారుడు వంశీకి ప్రజా దరణ తగ్గుతుందనే నెపంతో బాల్క సుమన్ చేతుల మీదుగా ప్రారంభించిన అభివృద్ధి పనులకు వీరి హస్తం అడ్డుగా పెడు తున్నట్లు స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే అధికార పార్టీ ఒకే కుటుంబానికి చెంది న ముగ్గురికి అవ కాశం ఇవ్వడంపై కాంగ్రెస్ నేతలు అసహనం వ్యక్తం చేస్తుండగా, ఓట్ల కోసం నియోజక వర్గం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అడ్డుపడడం బీఆర్ఎస్ పార్టీ కి కలిసి వచ్చే అంశంగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజ లు త్రాగునీరు లేక అవస్థలు పడుతు ండగా, అట్టి సమస్యపై ఎమ్మెల్యే స్పం దించకపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్రాగు నీటి వసతులు కల్పించాలని కోరిన మహిళలపై అక్రమ కేసులు నమోదు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్ప డడం మాని, వారిపై నమోదు చేసిన కేసులను కొట్టివేసి, నియోజకవర్గంలో త్రాగునీటి వసతులు కల్పించడమే కాకుండా నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను యధావిధిగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓట్ల కోసం ఎమ్మెల్యే దిగజారుతున్నారు

### : జనగామ రాజశేఖర్, ఎర్రగుంట పల్లి మాజీ ఉప సర్పంచ్




మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ఎనలేని కృషి చేసి నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిం చి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట గా, ఇప్పటి ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆయన కుమారుడు వంశీని లోక్ సభ ఎన్నికలలో గెలిపించుకోవ డానికి బాల్క సుమన్ చేప ట్టిన అభివృద్ధి పనులకు అడ్డుగా నిలుస్తు న్నారు. ఆయన అధికారంలోకి వచ్చి నా లు గు నెలలు గడుస్తున్నా నియోజకవర్గానికి చేసిందేమి లేదు. బాల్క సుమన్ చేసిన అభివృద్ధి పనులు పూర్తయితే బీఆర్ ఎస్ పార్టీకి ప్రజాదరణ పెరుగు తుందనే ఆందోళనతో నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పను లను నిలిపివేయడమే కాకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బాణా యిస్తున్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎమ్మెల్యే ఏం చేసినా ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉంటారు. వారి ఓటు హక్కుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారు.

# వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 01 :






పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సదుపాయం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వేసవిలో వడదెబ్బ నుండి సంరక్షణ కోసం చేపట్టే చర్యలు, అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతుల సదుపాయం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు తో పాటు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున ప్రజలకు ము ఖ్యంగా చిన్నపిల్లలకు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి చేయవలసినవి మరియు చేయకూడనివి,వడ దెబ్బకు గురైన వారికి చికిత్స విధానం, చికిత్స మరియు వడ దెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఆశ బస్తీ దవఖాన, పట్టణ ఆరోగ్య కేంద్రంలలో సరిపోయే విధంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉంచాలని ఆదేశించారు. బస్తీ దవఖాన, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ మరియు ఐవి ఫ్లూయిడ్స్, ఇతర మందుల వివరాలను తెలియపరచాలన్నారు. ఏప్రిల్, మే మాసాల లో ఎండలో తీవ్రంగా ఉండడం వల్ల ఉదయం 11 గంటల నుండి 4:00 వరకు ప్రజలు బయటకు రావద్దని తెలియజేశారు. అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతుకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసి పాఠశా లలు తిరిగి తెలుసుకునే లోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్తు, తరగతి గదుల మరమ్మతులు, బాలికల కోసం అదనపు మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాల న్నారు. చేపట్టిన పనులనాటిని ఆన్ లైన్ లో అప్లోడ్ చేసి ఎంబి రికా ర్డులు పూర్తి చేసినట్లయితే డబ్బులు చెల్లించుటకు వీలు పడుతుంద న్నారు. రాబోవు రెండు నెలలలో వేసవి తీవ్రంగా ఉంటున్నందున ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం, హ్యాబిటేషన్, మున్సి పాలిటీలలో త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల వారిగా నీటి సరఫరా కొరకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ప్రతిరోజు నేటి సరఫరా చేయాలా చూడాలన్నారు. పైప్ లైన్లు లీకేజీలు ఉంటే వెంటనే సరి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. వరి ధాన్యం కొను గోలుకు అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు టెంట్లు తాగునీరు సదుపాయం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ చిన్నారెడ్డి, యస్ ఈ జగన్మోహన్, ఈ ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ భీమేశ్వరరావు, ఈ ఈ పి ఆర్ విజయ్ కుమార్, డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు, డిపిఓ వెంకటరెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి శశికళ, జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకొచ్చే వరి ధాన్యమును నిబంధనల ప్రకారం తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు**



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 01 :

కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యంను నిబంధనల ప్రకారం తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గద్వాలలోని ఐడిఓసి సమావేశ మందిరంలో సోమవారం వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే దాన్యం తేమశాతం 17 లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 62 ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారని, రైతులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత సిబ్బంది సహకరించాలన్నారు. రైతులు తమ పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యమును సంబంధిత ఏఈఓ లు పరిశీలించాక టోకెన్ (రసీదు) రాసి ఇవ్వాలన్నారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి తూకం చేయించుకోవాలన్నారు. క్వింటాలుకు కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఏ' రకం రూ.2203, సాధారణ రకానికి రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో తమ ధాన్యాన్ని ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చూడాలన్నారు. ధాన్యం తూకం వేసిన తర్వాత రైతులు కొనుగోలు రసీదు పొందాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఎ ఓ , ఎ ఈ ఓ ,కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్సై శ్రీనివాసులు




మానవపాడు,( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 01.

**జోగులంబ గద్వాల జిల్లా** ఉండవెల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు నెలల క్రితం మానవపాడు మండలం పెద్ద పోతులపాడు గ్రామానికి చెందిన బి చంద్రశేఖర్..మూడు నెలల క్రితం తన ఫోన్ ను వివో రూ 18000/-పోగొట్టుకున్నాడు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసుకొని ఫోనును రికవరీ చేసి సోమవారం బాధితుని కి మొబైల్ ను అందజేయడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )

యాసంగి 2023-24 సీజన్ కు సంబందించి వరి ధాన్యం కొను గొలు కేంద్రాలను అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎస్.మోహన్ రావు సోమవారం ప్రారంభించారు. భూత్పూర్ మండలంలో మద్ది గట్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో యాసంగి సీజన్ సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలకు 1,32,676 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో 190 వరి ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అందులో పి. ఏ.సి ఎస్ ద్వారా 87, ఐ.కె.పి ద్వారా 98 ,డి.సి.ఎం.ఎస్ ద్వారా 4, మెప్మా ద్వారా 1 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 60 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చినట్లు, మిగతా కొనుగోలు కేంద్రాలువరి కోతలు ననుసరించి షెడ్యుల్ ప్రకారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా త్రాగు నీరు, నీడ వసతి కల్పించేలా టెంట్, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల ప్రకారం విక్రయించి గ్రేడ్ - ఏ ధాన్యం కు క్వింటాల్ కు 2203 రూ.లు, సాధారణ రకం కు 2183 రూ.లు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారిణి ఏ.పద్మ, పౌరసరఫరాల సంస్థ డి.ఎం.ప్రవీణ్, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జూన్ 2 కు వాయిదా

**జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 ( ప్రజాజ్యోతి బ్యూరో )

ఈ నెల 2వ తేదీన జరుగనున్నమహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజ కవర్గ శాసన మండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ను జూన్ 2 తేదీ కి వాయిదా వేస్తూ, జూన్ 5వ తేదీలోగాఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు సోమవారం నోటిఫి కేషన్‌జారీ చేసినట్లు,రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ మార్చి 16 న ప్రకటించి నందున అదే రోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోకి వచ్చినట్లు, ఎం.ఎల్.సి ఉప ఎన్నిక కౌంటింగ్ పార్లమెంట్ ఎన్నికల పై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నిక కౌంటింగ్ జూన్ 2వ తేదీకి వాయిదా వేస్తూ, ఎన్నికల ప్రక్రియ జూన్ 5 లోగా పూర్తి చేయాలని నోటిఫి కేషన్ ఆయన ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

## దేశ వ్యాప్తంగానే కాదు, తెలంగాణ లోనూ
# మోదీ ప్రభంజనం మొదలైంది

**అరుణమ్మ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చిన మిడ్జిల్, ఉర్కొండ మండలాల కార్యకర్తలు**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 1

( ప్రజా జ్యోతి బ్యూరో )




మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఎటువెళ్లినా అభ్యర్థి అరుణమ్మకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు, అడుగడుగునా నిరాజనాలు పలుకుతున్నారు. తాజాగా సోమవారం జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రము లో మిడ్జిల్, ఊర్కొండ మండలాల ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త చేయాల్సిన ప్రచారం విధి విధానాలను నేతలు వివరించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగానే కాదు, తెలంగాణ లోనూ మోదీ ప్రభంజనం మొదలైందని మళ్లీ ప్రధానిగా మోదీ రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో మెజారిటీ సీట్లు గెలుస్తామని అందులో పాలమూరు సిటు ఖాయం అని దేశంలో ప్రతి ఒక్కరూ చెబుతున్నది ఒక్కటే.. ఈసారి మా ఓటు మోదికే వేస్తామంటున్నారు.

### కార్యకర్తలు చేయాల్సింది ఇదే

బూత్ స్థాయి నుంచే పార్టీ ని పటిష్టం చేసుకోవాలని, అందరి లక్ష్యం ఒక్కటే దేశంలో అభివృద్ధి చెందాలి అంటే మరొక్కసారి మోదీ ప్రధాన్ని కావాల్సిందే అనే లక్ష్యంగా బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కలవాలన్నారు. ఈ పదేళ్లలో దేశంలో మోదీ సర్కారు సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదన్నారు. కరోనా పరిస్థితుల్లో ప్రపంచం వ్యాప్తంగా ఉన్న దేశాల ఆర్థిక ప్రగతి కుంటుపడితే... భారత ప్రగతి మాత్రం ఆమాంతంగా పెరిగింది. ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో గత పదేళ్లలో మోదీ ఆదర్శవంతమైన పాలనను అందించారని కొనియాడారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ఇక లేనట్లేనని వాళ్ళు అధికారంలో ఉండి ప్రజలకు చెసింది ఏమి లేదన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయ్యాలి

### మహిళలకి 2500. భృతి ఇచ్చారా..? నిరుద్యోగులకు 4000 ఇచ్చారా..?

మహిళలకు, వృద్దులకు పెన్షన్ ఇచ్చారా..? రుణమాఫీ చేసారా..? 500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చారా..? అని ప్రశ్నించారు. తెలంగాణ %శ్రీ%7 సీట్లు గెలిస్తే, రాహుల్ ప్రధాని అయితే అరు గ్యారంటీ లు అమలు చేస్తారంట, ఇక్కడ 17 సీట్లు గెలిచేది లేదు.. అక్కడ రాహుల్ ప్రధాని అయ్యేది లేదు.. ఆ అరు గ్యారంటీలు అమలు చేసేది లేదన్నారు. మోదీ కరిష్మా ముందు ఎవ్వరు నిలబడరు..

### వీళ్ల ముఖాలైనా తెలుసా..?

మహబూబ్ నగర్ లో బీ అర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు గుర్తింపే లేదు అలాంటి వాళ్లకు ఓట్లు అడిగే మొహమే లేదన్నారు. ఈ దేశ భవిష్యత్ కోసం, ఢిల్లీ నుంచి గల్లీ స్థాయి వరకు అభివృద్ధి కోసం మరోసారి మనం మోదీని గెలిపించుకోవాలి . 500 ఏళ్లనాటి మన హిందువుల కల అయోధ్యలో రామ మందిర నిర్మాణం.. చేసి.. ప్రతి ఇంటికి అక్షింతలు పంపిన మోదీని మనం తప్పక ఆదిర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పద్మజా రెడ్డి, జిల్లా నాయకులు బుడ్డన్న, వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మిడ్జిల్ మండల ఇన్చార్జి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుబాల త్రిపుర సుందరి, రాజేశ్వర్, తిరుపతి, రాపోతుల శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీతిరుపతమ్మ, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు. భాస్కర్ వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం



మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 ( ప్రజాజ్యోతి బ్యూరో )

జిల్లా కేంద్రంలోని హన్మాన్ పుర యూనిక్ ఫంక్షన్ హాల్ లో షేక్ ఉమర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డితో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎన్ పి వెంకటేష్, సురేందర్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సి రాఘవేందర్, లక్ష్మణ్ యాదవ్, నసీర్ మున్నాబ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది

**మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్**



మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 ( ప్రజాజ్యోతి బ్యూరో )

బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చిందని మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ లో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మైనారిటీ ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. జిల్లా కేంద్రంలో చనిపోతే పూడ్చేందుకు స్థలం లేదంటే తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జిల్లా కేంద్రంలో నాలుగు ప్రాంతాలలో స్మశాన వాటికలకు స్థలం కేటాయించడంతో పాటు వసతులు కల్పించేందుకు నిధులు ఇచ్చినట్టు చెప్పారు. మసీదుల అభివృద్ధితో పాటు దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. ముస్లిం పిల్లలు చదువుకునేందుకు తెలంగాణలోనే అత్యధికంగా మైనారిటీ గురుకులాలు తీసుకురావడం తో పాటు సొంత పాఠశాల భవనల నిర్మాణం కోసం రూ.128 కోట్ల తీసుకువచ్చానని, భవనాల నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. రూ . కోటి తో హజ్ హౌస్ నిర్మాణం కొనసాగుతుందని చెప్పారు. అనంతరం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు హదీ నివాసంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అబ్దుల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ రెహమాన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్ట రవికిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తకీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరును కాపాడుకుందాం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 ( ప్రజాజ్యోతి బ్యూరో )



అమరరాజ పరిశ్రమ పనులను నిబంధనలు లేకుండా ప్రజా అభిప్రాయలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారని వెంటనే నిలిపివేయాలని సోమ వారం డిజిపి కీ పిసిసి సభ్యులు బక్క జడ్సన్,అమరరాజ బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ఎం తిరుపతి రెడ్డి,తోకల కృష్ణయ్య, నాగరాజ్, శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్, వకేష్,మహబూబ్ నగర్ అభివృద్ధి ఫోరం ఛైర్మెన్ మున్నూరు రవి పిర్యాదు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా, దివిటీపల్లి గ్రామం, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 4వ వార్డు ఎదిర మరియు దివిటీపల్లి గ్రామంలో మంజూరు చేసిన ప్రమాదకర లిథియం పరిశ్రమ యూనిట్‌పై ఇప్పటికే రాష్ట్ర గవర్నర్ కు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ మరియు ఆదివాసీ ట్రిబ్యునల్ డెవలప్‌మెంట్ బోర్డులకు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ప్రజల సందేహాలను నివృత్తి చేయడానికి క్రింది ఏజెన్సీల నుండి నివేదిక అవసరం దీని ప్రజాలకు తెలియజేసి ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి పిర్యాదు చేశారు. **ఏజెన్సీల నుండి కొరుతున్న దిగువ నివేదికలు:**

1. పబ్లిక్ రిపోర్ట్‌తో స్థాపించబడే ఫ్యాక్టరీకి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుండి క్లియరెన్స్. 2. పరిశ్రమ యొక్క బ్లూ ప్రింట్, దాని తయారీ ఉత్పత్తులు మరియు భద్రతా చర్యలు. 3. ఫ్యాక్టరీ నుండి ప్రమాదకర వ్యర్థాలను కలుషితం చేయడం మరియు తగిన భద్రతా చర్యలు. 4. ఆంధ్ర ప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలో ఉన్న ప్రధాన కార్యాలయంలో అదే ఫ్యాక్టరీని ఎందుకు అనుమతించరు. 5. భోపాల్ గ్యాస్ దుర్ఘటన మరియు విశాఖపట్నం గ్యాస్ లీకేజీ దృశ్యాలు వంటి విపత్తులను ఈ ఫ్యాక్టరీ ఎలా ఎదుర్కొంటుంది. పై చర్యలను ఉల్లంఘిస్తూ పనులు కొనసాగుతున్నాయి మరియు అందువల్ల అట్టి కార్యకలాపాలను వెంటనే ఆపాలని పిర్యాదు లో పేర్కొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):



సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలం లక్కిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలోప్రజలకు సామాజిక అంశాలు అయినా మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, పోలీస్ చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల ఉపయోగాలు మొదలగు విషయాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్వ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతము ఎక్కడో ఒక దగ్గర దొంగతనాలు జరుగుతున్నందువల్ల ప్రతి గ్రామంలో ప్రజలు కలిసికట్టుగా ఉండి దొంగతనాల నివారణ కొరకు, అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరిపైన అన్న అనుమానం ఉంటే వెంటనే పోలీసు డయల్ 100 సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. అలాగే గ్రామాలలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల పాలవుతారని మరియు ఆర్థికంగా నష్టపోతారని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుంచుకోని సమాచారం ఇవ్వాలని మరియు తోటి మిత్రులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని ప్రజలకు సూచించారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కళాబృందం పోలీసులు పాటల ద్వారా మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్వ కానిస్టేబుల్ సతీష్,పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సంగెం, ఏప్రిల్ 1,(ప్రజా జ్యోతి): నెక్కొండ నుంచి వచ్చేటువంటి 33 కేవీలైన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంగెం మండలంలోని తీగరాజుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తిగరాజుపల్లి, సోమ్లా తండ, షాపూర్ గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలలో చేపడుతున్న సాంకేతికపరమైన పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. కావున ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లి కి పుస్తె మట్టలు చీర గాజులు విరాళం

* ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా



**రఘునాథపల్లి, ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి)** సోమవారం ఉదయం హైదరాబాద్ లోని నాగోల్ లో.ఉప్పల శ్రీనివాస్ గుప్త నివాసానికి. రఘునాథపల్లి మండలం, రఘునాథపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం,అయిలయ్య-ఎల్లమ్మ ల కూతురు (ప్రసన్న) మమత వివాహం సందర్భంగా వచ్చి కలిసినారు, అందులో భాగంగా వారి కుటుంబ పరిస్థితి గమనించి, వారి ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని, ఆడబిడ్డ వివాహం కోసం. ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పెళ్లి కూతురు, తండ్రి:అయిలయ్య రఘునాథపల్లి సర్పంచ్ శివకుమార్ , రాయప్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకుడు, బ్రదర్ సురేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు పోలీసులు జవాబుదారీగా పని చేయాలి

* ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి)** ప్రజలకు పోలీసులు జవాబుదారీగా పని చేయాలని జయశంకర్ భూ పాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలపై అలసత్వం వద్దని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, విధులు నిర్వహించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

*రేగొండలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...



**రేగొండ మండలం, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 1భూపాలపల్లి నియోజకవర్గం :** కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈరోజు(సోమవారం) భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ గార్డెన్స్ లో రేగొండ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు హాజరయ్యారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయని అన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి



* ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.ఐపిఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న చోళ్ళేటి ఇంద్రా చారి పదవీ విరమణ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ips ఆయనను శాలువా తో సత్కరించి మెమెంటో ను అందచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా భాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చోళ్ళేటి ఇంద్రా చారి అభినందనలు తెలియజేశారు.శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని సూచించారు.పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయటం గొప్ప వరమని అన్నారు.నిబద్ధత,బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఏఎస్ఐ ఇంద్రా చారి క్రమశిక్షణతో పోలీస్ శాఖకు అందించిన సేవలను,ఆయన పనితీరును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, ఎస్.ఐ నగేష్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బెస్తగూడెం గ్రామ శివారులో క్షుద్ర పూజలు

* భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**వెంకటాపురం ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వెంకటాపురం నుండి ఎడిజర్లపల్లి వెళ్లె ప్రధాన మార్గంలోని బెస్తగూడెం గ్రామానికి వెళ్లే మూల మలుపు వద్ద ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున క్షుద్ర పూజలు చేసి పసుపు,కుంకుమ, నిమ్మకాయలు, కొబ్బరికా పూజకు ఉపయోగించిన ఇతర సామాగ్రిని తెల్లని పంచలో పెట్టి రహదారి పక్కన పడేశారు.ప్రధాన మార్గంలో భయంకరంగా ఉండడంతో ఆ మార్గం గుండా వెళ్తున్న పాదచారులు,వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ప్రదేశంలో ఇంతకుముందు కూడా గుప్తనిధుల కోసం ఇలాంటి సంఘటనలు జరిగినట్టు వినికిడి. మానవుడు చంద్రమండలానికి వెళ్లి వస్తున్న ఈ కాలంలో కూడా మూఢనమ్మకాలతో ఇలాంటి క్షుద్ర పూజలు చేసే మనుషులు ఉన్నారా అని యువత చర్చించుకుంటున్నారు. ఇలాంటి పూజలు చేసి ప్రజలను మానసికంగా ఇబ్బంది పెట్టే వారిని పోలీసులు గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



* వరి ధాన్యం కొనుగోలు కమిటీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం
* జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరి ధాన్యం కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరపై (ఎ గ్రేడ్ - 2203, కామన్ గ్రేడ్ - 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం (17%) ఉండేలా చూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు సంబంధిత కొనుగోలు కేంద్రాల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఏవో వినోద్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంఓ నరేందర్ రెడ్డి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఆర్డీఏ శ్రీనివాస్, డీపీఎం రాజేందర్ ప్రసాద్, లారీ కాంట్రాక్టర్స్, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ఏప్రిల్ 1:** రాష్ట్రంలో అధికారపగ్గాలు చేపట్టి ఊపు మీదున్న కాంగ్రెస్ లోకి చేరికల ప్రవాహం కొనసాగుతుంది. చేరికలను ఆహ్వానించాలని హస్తం పార్టీ నాయకత్వం నిర్ణయించటంతో ఇతర పార్టీలకు చెందిన నేతలు మరియు భూపాలపల్లి మండలం సెగ్గంపల్లి బొగ్గు కంటా లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులు సుమారు 300 మంది సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, జిల్లా నాయకులు, కౌన్సిలర్లు, యూత్ నాయకులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**జనగామ, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అందరూ శ్రద్ధగా నేర్చుకోవాలని అన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణపై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ శిక్షణకు నియోజకవర్గం నుంచి (280) మంది పీవోలు, ఏపీవోలు హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జనగామ కొమురయ్య, పీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## బమ్మెర పోతన మందిర నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

* పనులను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**పాలకుర్తి, ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):** జిల్లాలోని పాలకుర్తి మండలంలో నిర్మాణ దశలో ఉన్న బమ్మెర పోతన మందిర నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం బమ్మెర పోతన మందిర నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా మందిర నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మిగిలిన పనుల నిమిత్తం బడ్జెట్ కు సంబంధించి అవసరమైన మేరకు నిధుల మంజూరుకి ప్రాతిపాదనలు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఘనపూర్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నడూ లేని స్థాయిలో కరువు వచ్చింది...

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో ఎన్నడూ లేని స్థాయిలో కరువు ఛాయలు ఏర్పడ్డాయని దీనివల్ల రైతులు ఇబ్బంది పడక తప్పడం లేదని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మసాగర్ మండలంలోని దేవాదుల ఉత్తర కాలువ తూము దగ్గర నీటిమట్టాన్ని పరిశీలించారు. అక్కడే దేవాదుల డిఈ ప్రశాంతి ఏఈ అరవింద్ తో మాట్లాడి నదిలో నీటిమట్టం తక్కువగా ఉన్న మోటార్లు ఆఫ్ చేశారని తెలుసుకున్నారు. అనంతరం అక్కడే పాత్రికేయుల సమావేశంలో ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ వర్షపాతం ఈ సీజన్లో ఒకరోజు నమోదు కావడంతో అటు ప్రాజెక్టుల్లో త్వరగా నీటిమట్టం తగ్గిపోయిందని గతంలో ఎన్నడు కూడా ఇలాంటి పరిస్థితి తలెత్తలేదని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడంతో నీటి పంపింగ్ సాధ్యం కాక ఎల్లమిడిలో కూడా నీరు తక్కువగా ఉందన్నారు ఇదే కాకుండా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల మూడో పేజ్ పనులను సరైన టైంలో పూర్తి చేయకపోవడం వల్ల జలాశయాల్లోకి రైతులకు అవసరం పడే స్థాయిలో నీటిని పంపించేసుకోలేకపోయామని అన్నారు. వ్యవసాయ రంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నుంచి బిజెపి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందరం లేదని ఆరోపించారు. రైతు సంఘాన్ని ఆదుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ముందుకు వెళుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలయ్య,ఎల్కతుర్తి మాజీ అధ్యక్షులు సంతాజి, నాయకులు కేత్రి లక్ష్మిరెడ్డి, కొలుగూరి రాజు, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల సమృద్ధి మోదీ గ్యారెంటీ లాభార్తీ అభియాన్



* కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మహబూబాబాద్ అసెంబ్లీ కన్వీనర్ వేమ్ముల కొమ్మాల్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో ల్యాభర్తీ అభియాన్ పథకం ద్వారా లబ్ధిదారులనుకలిసిన మహబూబాబాద్ అసెంబ్లీ కన్వీనర్ వేముల కోమల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీప్రవేశపెట్టిన పథకాలు మీకు లభించినవాఅని ఇంటికి వెళ్లి లబ్ధి విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. అలాగే మీ ఆశీర్వాదం ప్రధాని నరేంద్ర మోడీ ఉండాలని మరొక్కసారి ప్రధానిగా అవకాశం ఇవ్వాలని సవినయంగా మనవి చేస్తున్నాము అని వారు అన్నారు.

లబ్ధిదారులను కలిసి గత 10సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొంద్దిన ప్రత్యేక్షంగా లబ్ది దారులను కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి,మరొక సారి మోడీ గారిని ఆశీర్వధించాలి అని కోరడం జరిగింది.

**అనంతరం కోమల్ రెడ్డి మాట్లాడుతూ...**

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశారని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు కట్టించారనీ, ప్రధానమంత్రి స్వనిధి యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ వితరణ చేశారని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 11.8 కోట్ల రూపాయల రైతులకు 2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం చేశారు, మరియు 10 కోట్లకు పైగా ఉచిత LPG కలెక్షన్లు మరియు 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం చేశారని, అలాగే ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల లబ్ధిదారులకు ఐదు లక్షల ఆరోగ్య రక్షణ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మన ప్రియతమ ప్రధాని మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఎన్నో సంవత్సరాల మధుర స్వప్నమైన గిరిజన యూనివర్సిటీ మరియు డోర్నకల్ నుండి గద్వాల వరకు వయా సూర్యపేట మీదుగా కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం అలాగే నేషనల్ హైవేస్ ఎక్స్ప్రెస్ హైవేస్ ఏర్పాటు చేయడం ఈ పార్లమెంటు తరఫున ప్రధాని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ దేశానికి మరొక మారు ప్రధానంగా మోడీ రావలసిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉంది అన్నారు మనమందరం మోదీ కుటుంబ సభ్యుల్లో భాగంగా ఉన్నాము దయచేసి ప్రతివారు విజ్ఞత ప్రదర్శించాల్సిన అవసరం ఉంది ఏ ఒక్క తప్పిదము కూడా చేయకుండా భారతీయ జనతా పార్టీని గౌరవ నరేంద్ర మోడీకి మీ ఓటు ద్వారా ఆశీర్వదించి తిరిగి మరొక్క మారు ప్రధానిగా నరేంద్ర మోడీ స్థానికంగా పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీలతో గెలిపించవలసిందిగా సవినయంగా మనవి చేస్తున్నాను అని అన్నారు.

# నల్గొండ జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి....

కొండమల్లేపల్లి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి:
నల్లగొండ జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1 నుండి 30 వరకు నెలరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు,పబ్లిక్ మీటింగ్ లు, సమావేశాలు నిర్వహించరాదని ఆదేశించారు. అలాగే ప్రజాధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవన్నారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల నాయకులు తమకు సహకరించాలని తెలిపారు.



# భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులైన భూతరాజు భరత్ కుమార్

కొండ మల్లెపల్లి ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి:
భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శిగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన భూతరాజు భరత్ కుమార్ సోమవారం నియమితులయ్యారు.
ఈ సందర్భంగా భూతరాజు భరత్ కుమార్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి



రాఖీ,కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని రానున్న నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు.

# ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

కోదాడ టౌన్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)
ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా పారదర్శకంగా నిర్వర్తించాలని కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ప్రిసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకుని ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం 12 పూర్తిచేసి రెవెన్యూ సిబ్బందికి అందజేయాలన్నారు. ఎన్నికల శిక్షణకు లో అందజేసిన నిబంధనల సూచనలను పూర్తిగా అధ్యయనం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయి గౌడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఎలక్షన్



డిప్యూటీ తహసిల్దార్ అనిల్ సంధ్యారాణి,ఆర్.ఐ లురాజేష్,సుజిత్,ఎస్.ఎల్.ఎమ్ టీ లు విప్పర్ల రమేష్, చందా శ్రీనివాసరావు, ఏఎల్. ఎమ్ టీలు యం. డి హమీద్, వస్కుల రామారావు, డి.వెంకటేశ్వర్లు, తల్లడా శ్రీనివాసరావు,బొల్లికొండ కోటయ్య, పి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది, పలు మండలాల పీఆర్.వోలు ఏపీ ఆర్ వోలు పాల్గొన్నారు.

# కుక్క కాటు మందు ల్లో ఎటువంటి గోల్ మాల్ జరుగలేదు... కోదాడ ప్రభుత్వ వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ

కోదాడ టౌన్ ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి)
కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో కుక్క కాటుకు ఇంజక్షన్ మందు గోల్మాల్ అంటూ వచ్చిన వార్త కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ దశరథ స్పందించారు సోమవారం వైద్యశాలలో అంతర్గత కమిటీని నియామకం చేసి మందుల పంపిణీ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ లను దర్యాప్ నిర్వహించారు దర్యాప్తు అనంతరం డాక్టర్ దశరథ మాట్లాడుతూ అంతర్గత కమిటీ క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించిందని కుక్క కాటు మందుల పంపిణీ జరగలేదని స్పష్టం చేశారు. వైద్యశాలపై వచ్చిన వార్తలు అపోహలని వెల్లడించారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. సిబ్బంది ఎవరైనా మందుల పంపిణీలో అవకతవకలకు పాలుడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంతర్గత కమిటీ సభ్యులు వైద్యులు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత

తుంగతుర్తి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లతా రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని తుంగతుర్తి, వెలుగుపల్లి, వెంపటి, రామన్నగూడెం తండ, గొట్టిపర్తి గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా వెలుగు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబుతో కలిసి అడిషనల్ కలెక్టర్ లతా ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించిందని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సిబ్బందికి సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లర్లకు పంపించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన అనంతరం 24గంటల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బు జమ చేస్తుందని తెలిపారు. రైతుల నుంచి ఉధ న్యా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



తహసిల్దార్ చామల రమణారెడ్డి, ఎంపీ ఓ భీమ్ సింగ్ నాయక్, ఏ పీ ఓ నరసయ్య, అగ్రికల్చర్ అధికారి బాలకృష్ణ, ఏవో ప్రసన్న, సీ సీలు యాదగిరి, నర్సింగ్ నాయక్ ,నర్మద తో ఆయా గ్రామాల మహిళా సంఘం కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నరేంద్రమోదీ తుఫాన్ విస్తుంది

## -400 సీట్లు గెలిచి మూడో సారి బీజేపీ అధికారంలోకి రాబోతుంది

## -పదవికి గ్యారంటీ లేని వారు ఆరు గ్యారంటీ లనుఅమలు చేస్తారా

హుజూర్ నగర్ ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి)
దేశంలో నరేంద్ర మోడీ తుఫాను విస్తుందని నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణములోని బీజేపీ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొబ్బాబాగ్యా రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానం పూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 70 సంవత్సరం లో చేయలేని అభివృద్ధి ని 4 సంవత్సరాలలో చేసి చూపించానని అన్నారు. దేశంలో మోడీ హవా కొనసాగుతుందని ప్రజలు మూడో సారి కూడా మోడీ ని కోరుకుంటున్నారాని అన్నారు. దేశం గురుంచి ఆలోచించే ప్రతి వ్యక్తి మోడీకి ఓటు వేయాలని అనుకుంటున్నారు. పది సంవత్సరాలలో అభివృద్ధి మోడీ హయాంలో జరిగింది. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి మోడీ ప్రభుత్వం లో జరిగింది. పెండింగులో ఉన్న సమస్యలను పూర్తి చేసిన వ్యక్తి మోడీ. ఎన్నో సంవత్సరాలు గా ఉన్న 370 రద్దు,రామాలయం లాంటి వాటికి పరిష్కారం లభించింది. ఆక్రమిత పాకిస్తాన్ కూడా మన దేశంలో చేరడానికి సిద్ధం గా ఉందన్నారు తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు కేటాయించిన వ్యక్తి మోడీనే అన్నారు. 6 గ్యారెంటీ 60 అబద్ధాలు ఆడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పదవికి గ్యారంటీ లేని వారు 6 గ్యారంటీ లు అమలు చేస్తారా. కేంద్రంలో





400 పార్లమెంట్ సీట్లు గెలిచి మూడో సారి బీజేపీ అధికారంలోకి రాబోతుంది. నల్లగొండ జిల్లాలో బీజేపీ గెలిస్తే జిల్లాకు నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేసుకోవచ్చు. నల్గొండ పార్లమెంట్ గెలిస్తే కేంద్రం నుంచి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానారు. అమెరికా లాంటి దేశంలో కూడా మోడీ కి మంచి పేరు,పలుకుబడి ఉందనీ , రాష్ట్రంలో పేరుకే మంత్రులు కానీ ఒక్కరు కూడా పని చేసే పరిస్థితి లేదన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉత్తమ్ ఇక్కడ స్థానికంగా ఉండి పంటలు ఎండి పోతున్న నీళ్లు విడుదల చేయలేదు. ఒక్క ఎకరానికి 30000 వేల రూపాయలు పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ .బారస లో ఇవ్వాళ నిలబడటానికి అభ్యర్థులు కరువు. ఇండియా కూటమి మొత్తం కలిపి కూడా 50 సీట్లు రావడం కూడా కష్టం గా ఉంది. నేను రాజకీయాలకి వచ్చిన దగ్గర నుంచి యువత కోసం పని చేసినా. వచ్చే ఎన్నికల్లో400 సీట్ల లో నల్లగొండ పార్లమెంట్ సీటు ఉండాలని కోరుతున్న. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య అంబాల నరేష్ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఇంటి రవి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మూడోసారీ ప్రధాని మోదీనే

## భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

తుంగతుర్తి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)
దేశంలో నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావడం తో పాటు భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ ప్రబారి పాపారావు తెలిపారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ కాప రవి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై సైనికుల ముందుకు సాగాలని ప్రతి బూతులో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో కాషాయ జెండా ఎగరవేసి మళ్లీ నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. బూర నర్సయ్య గౌడ్ గతంలో ఎంపీగా ఉన్నప్పుడు తన పార్లమెంట్ నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. బీబీ నగర్ ఎయిమ్స్, కేంద్రీయ విద్యాలయం, పాస్‌పోర్ట్ కేంద్రం ఎంపీగా ఉన్నప్పుడే బూర



నర్సయ్య గౌడ్ తీసుకువచ్చినట్లు ప్రజలకు వివరించాలని కోరారు. మరోసారి తనకు ఎంపీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, సంకినేని రవీందర్ రావు, దోనూరి వీరారెడ్డి, ఉమా మహేశ్వరరావు, లాభార్థి ప్రముఖ డాక్టర్ ప్రియదర్శిని, పార్లమెంట్ కోకన్వీనర్ శ్రీనివాస్,అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, దీన్ దయాల్, మందిరాల మండల అధ్యక్షులు భుతం సాగర్, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, గుంటి సతీష్,గుదే మధుసూదన్ యాదవ్, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల నిర్వహణపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

తుంగతుర్తి ఏప్రిల్1(ప్రజా జ్యోతి)
సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నిర్వహణపై ప్రేసీడింగ్ ఆఫీసర్లు సహాయ ప్రేసీడింగ్ ఆఫీసర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా పిఓలకు ఏపీవో లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన



కల్పించారు. ముఖ్యంగా ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా మాక్ పోల్ నిర్వహణ. కంట్రోల్ యూనిట్. వివి ప్యాట్ ల ఉపయోగ తో పాటు ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని పోలింగ్ బూతులలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కోరారు .పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరిగేందుకు ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ రూపొందించుకోవాలని ఆమె సూచించారు. ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ఈ శిక్షణను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం రూపొందించిన మార్గదర్శకాలు నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని కోరారు. అనంతరం ఈవీఎంల పనితీరు ఎన్నికల నియమావళి విధులపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు రమణారెడ్డి. అమీన్ సింగ్ తో డిప్యూటీ తాసిల్దార్. తోపాటు అధికారులు పీవోలు ఏపీవోలు పాల్గొన్నారు.

# పెద్దింటీ అమ్మాయి పెండ్లి కి పూస్తే, మట్టెలు, చీర బహుకరించిన :పుల్లూరి ఉపేందరుసూర్యకళ.

రాజపేట ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట గ్రామ వాస్తవ్యులులైన కీర్తిశేషులు సీత హనుమంతు కుమార్తె వివాహానికి ఎస్ వి గ్రూప్ బిల్డర్ పుల్లూరి ఉపేందర్ సూర్యకళ దంపతులను కు వివాహ ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. అనంతరం పేద కుటుంబానికి పుల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంగారు పూస్తే వెండి మట్టెలు, గాజులు విలువైన చీర ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు గౌరవ అధ్యక్షులు పేంట రమేష్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య ప్రెస్ ఫోటోగ్రాఫర్ బీర్రు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాములు నర్సింహులు, కోశ అధికారి కనుకుంట్ల శేఖర్, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చిన్నం బాలరాజు రాజాపేట గ్రామ వాస్తవ్యులు చుంచు నారాయణ పోట్టబత్తీని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతి యాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో

భువనగిరి,ఏప్రిల్ 1ప్రజాజ్యోతి

రంజాన్ పవిత్ర మాస ఉపవాసా దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం,కుటుంబాల కు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో,రెండవ రోజు సోమవారం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ,జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తి యాక్ అహ్మద్ ల,ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మదర్ థెరిస్సా హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ కుమార్,మాట్లా డుతూ పవిత్ర,రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమాన్ని దృష్టియందుం చుకొని,స్వచ్ఛందంగా నిత్య వసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్,అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ లు,చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అభి నందించారు. భవిష్యత్తులో మరిన్ని,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దీనికి తమ వంతు,సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం,ఇంతియాజ్ మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్,సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఏటాలాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ వారి సౌజన్యంతో ఇప్పటికే ఆదివారం రెండు లక్షల రూపాయల,విలువగల నిత్యవసర సరు కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సోమవారం రెండవ,విడతలో భాగంగా పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాల కు ఒక్కొక్కరికి 3000.రూపాయల రంజాన్ తోఫా కిట్లును మరో రెండు లక్షల రూపాయల తో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు . తమపై,ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజే స్తున్న,మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించాలన్నదే తమ లక్ష్య మన్నారు. ఈ కార్య క్రమంలో టీజేయు జిల్లా అధ్యక్షుడు ఎండి శానూర్ బాబా,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీఇస్తియాక్ అహ్మద్,సయ్యద్ రఫీఖ్ అహ్మద్,ఎండీ కామ్రాన్ హుస్సేన్,ఎండి సలీం ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ మొఖ్తార్,అహ్మద్,ఆదిల్ రాషేద్,షకీల్,రెయ్యాన్ తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ పాపన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి.

నాగారం ఏప్రిల్ 01ప్రజా జ్యోతి.
బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మొగల్ పాలకులకు తలవంచకుండా ఎదురొడ్డి పోరాడి ఏడేళ్లు గోల్కొండ కోటను చక్రవర్తిగా పరిపాలించిన గొప్ప యోధుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.



# చామల కిరణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాతి వెంకన్న

నాగారం ఏప్రిల్ 01ప్రజా జ్యోతి.
కాంగ్రెస్ పార్టీ నుండి భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డిని నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న గౌడ్ సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.



# ఘనంగా పుల్లూరు నాగభూషణం ప్రథమ వర్ధంతి.

రాజపేట ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట గ్రామ వాస్తవ్యులు ఎస్వీ గ్రూప్ బిల్డర్స్ పుల్లూరి ఉపేందర్ , సూర్యకళ దంపతుల,తండ్రి పుల్లూరి నాగభూషణం ప్రథమ వర్ధంతి హైదరాబాద్ లోని వారి స్వగృహంలో నిర్వహించారు. రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, వారి సోదరి శోభ అక్కడికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఎస్వీ గ్రూప్ బిల్డర్స్ పుల్లూరి ఉపేందర్ ను చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంట రమేష్,



అధ్యక్షులు ఉప్పల రమేష్, ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ప్రదాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింహులు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, సహయ కార్యదర్శి కార్యదర్శి చిన్న బాలరాజ్, ఉప్పల శ్రీనివాస్, బెజగం శ్రీనివాస్, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాస్, హిమ్మత్ సింగ్, రాజపేట గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెళ్లి రోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

కోదాడ టౌన్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి దంపతుల వివాహ వార్షిక వేడుకల సందర్భంగా కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలే కన్నబిడ్డలుగా భావించి ప్రజాసేవ అంకితమైన ఈ ఆదర్శ దంపతులు ప్రజల ఆశీస్సులతో కలకాలం వర్థిల్లాలని భగవంతుని కోరారు. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్,



## దూపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సొసైటీ కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏ గ్రేట్ ధర 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2103 రూపాయలు మద్దతులను ప్రకటించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భూమారెడ్డి, శంకర్, గంగారెడ్డి, లింగారెడ్డి, లక్ష్మణ్, సాయిలు, పోశెట్టి, సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## ఆగ్రోస్ నీలా సొసైటీలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకునేందుకు సోమవారం ఆగ్రోస్ వారి ఆధ్వర్యంలో రెంజల్ మండలంలోని వీరన్న గుట్టలో కొనుగోలు కేంద్రాన్ని మహమ్మద్ సనా ప్రారంభించారు. నీలా ప్రాథమిక సహకారి సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు కార్యదర్శి రాందాస్ తెలిపారు. రైతులు మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకొని లాభాలను పొందాలన్నారు. ప్రభుత్వం కేటాయించినటువంటి మద్దతు ధరలకు తేమశాతం 17 చూసుకొని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని, దళారులకు అమ్ముకొని మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇమ్రాన్, మౌలానా, గంగారం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల చట్టాలు నిబంధనలపై ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1. ఎన్నికల చట్టాలు, నిబంధనలపై ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణకు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగాను, నిష్పక్షపాతంగాను జరిగే విధంగా ప్రెసైడింగ్ అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను తమ నియోజకవర్గంలో నుంచి తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా ఫారం 12 లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించి వివరాలను 11 సీ లో పొందపరచాలని చెప్పారు. ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ అందనివారు సంబంధిత ఏఆర్ఓకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఉద్యోగి ఓటు ఎక్కడ ఉంటే అక్కడే ఓటు వేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు, మాకు పోల్ నిర్వహించడం, ఈవీఎం, వివి ప్యాట్ , డ్రాఫ్ట్ బాక్స్ నుంచి మాక్ పోల్ స్లిప్పులను తీసివేయడం, వివి ప్యాడ్ మాపోల్ పింక్ పేపర్ స్లిప్పులను వెనుక వైపు స్టాంపు చేసిన తర్వాత నలుపు కవర్లో సీల్ చేసే విధానం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణలో మాస్టర్ ట్రైనరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో 83 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

– జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 1. కామారెడ్డి జిల్లాలో 83 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన కంట్రోల్ రూమ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న కంట్రోల్ రూమ్ నెంబర్.08468- 220051 కు ఫిర్యాదు చేయవచ్చని రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 348 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 326, ఐకెపి ఆధ్వర్యంలో 22 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంకా 265 కొనుగోలు కేంద్రాలు వారం రోజుల వ్యవధిలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

## వడ్డీ వ్యాపారుల ఇండ్లు, దుకాణాలలో సోదాలు

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 1 ఎలాంటి అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం మరియు అధిక వడ్డీలు వసూలు చేస్తున్న గాంధారి మండలం కేంద్రం లోని పలు ఇండ్లు, ఆఫీసులు మరియు దుకాణాల సముదాయాల్లో ఎలాంటి అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారం మరియు అధిక వడ్డీలను వసూలు చేస్తున్నారనే సమాచారంతో సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గాంధారి ఎస్సై ఆంజనేయులు మరియు సిబ్బందితో సహా పలు ఇండ్లలో దుకాణాల్లో సోదాలు జరిపి విలువైన పత్రాలు, ప్రామిసరీ నోట్లు, బాండ్లు మొదలగునవి స్వాధీనం చేసుకొని జంగం సంతోష్, రవీందర్ గౌడ్ మరియు జాదవ్ గోపాల్ రావు లపై కేసు నమోదు చేశామని సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.



## ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 1 మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుంది. గండివేట్ గ్రామ ఎంపీటీసీ సారిక శ్రీనివాస్, మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్, పద్మ శంకర్, షదుల్, గంగారాం, వెంకన్న, గోపాల్, యుసుబ్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సమస్యలను తెలుసుకొని వారిని అభివృద్ధి అడుగుజాడలో నడిచే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కార్యకర్తలు తెలిపారు.

## పిట్లం మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రాజు



పిట్లం ప్రజా జ్యోతి ఏప్రిల్ 1 పిట్లం మండలం భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రాజును నియమించిన కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతార తెలిపార. ఈ సందర్భంగా మాట్లాడుతూ.పిట్లం మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తానని.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.అన్నారు తనకు సహకరించిన మండల బిజెపి పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉరి వేసుకుని వివాహిత మృతి



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలానికి చెందిన దండే బోయిన మానెవ్వ (38) భర్త బైరయ్య, వృత్తి అంగన్వాడీ ఆయా, వాళ్ళ ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయినది.అని ఫిర్యాదురాలు కూతురు తన తల్లి మరణం పై అనుమానం కలదు అని ఫిర్యాదు చేయగా రామారెడ్డి ఎస్సై విజయ్ కొండ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. మృతురాలికి ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.మృతురాలి కూతురు స్వాతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ కార్యకర్తల సమావేశం





కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 01. జహిరాబాద్ పట్టణంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు, ఐదు న్యాయాలతో కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ప్రజల ముందుకు తీసుకువెళ్లి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ ని కార్యకర్తలు అందరూ రెండు నెలలు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారుప్రజలందరికీ సముచిత న్యాయం దొరకాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలితెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక స్థానాలు గెలిపించిబహుమతిగా ఇచ్చి రుణం తీర్చుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ గారు, నారాయణ్ ఖడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,బాన్స్ వాడ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి , జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గ రెడ్డి , కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అవిశ్వాసం పై నేగ్గిన ఎంపీపీ

– ఎంపీపీ దశరథ్ రెడ్డి



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని మండల ఎంపీపీ దశరథ్ రెడ్డి పై గతంలో కొందరు ఎంపీటీసీలు అవిశ్వాసంపై ఆర్డిఓ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై ఎంపీపీ దశరథ్ రెడ్డి కోర్టు నాశ్రయించి స్టే తీసుకుని ఊరట చెందారు తీసుకున్నారు. సోమవారం ఉన్నతాధికారుల తో జరగాల్సిన అవిశ్వాసానికి ఎంపిటిసిల కోరం దిగిపోవడం వలన మండల ఎంపీపీగా నా రెడ్డి దశరథ రెడ్డి ని అవిశ్వాసం పై నెగ్గారు. ఈ విషయంపై ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించిన ప్రజాప్రతి నిధులకు,ఎంపిటిసి లకు, ధన్యవాదాలు తెలిపారు. తదుపరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు టపాసులు, సీట్లు పంచుకున్నారు.

## ఈనెల 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 : ఈనెల ఏడవ తేదీ ఆదివారం రోజున మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. ఈనెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పాఠశాలలో 7, 8, 9, 10వ తరగతి ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు వారికి కూడా మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పరీక్షను నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్లైన్లో నమోదు చేసుకొని పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

## వరి ధాన్యం కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించుకోవాలి



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 : రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సొసైటీ కార్యదర్శి రాము తెలిపారు. సోమవారం రెంజల్ ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు తీసుకువచ్చి తేమశాతం 17 కు పై ఉండే విధంగా ధాన్యాన్ని తీసుకువచ్చి ఏ గ్రేడ్ రకానికి 2203 రూపాయలు బి, గ్రేడ్ రకానికి 2183 రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. రైతులు సొసైటీ కేంద్రంలో సీరియల్ వారిగా నమోదు చేసుకోవాలని, రైతుల ధాన్యాన్ని తప్పనిసరిగా కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసాద్, సొసైటీ సిబ్బంది ఇంతియాజ్, కిషోర్, రైతులు సాయన్న, శంకర్, రాములు, లక్ష్మణ్, పోశెట్టి తదితరులు ఉన్నారు.

## చెరువులో పడి మహిళ ఆత్మహత్య

రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 01 : జీవితంపై విరక్తి చెంది చెరువులో పడి మహిళా ఆత్మహత్యకు ఓ పాల్పడినట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండల కేంద్రానికి చెందిన పిల్లి లక్ష్మి 38 సంవత్సరాల మహిళ గ్రామ శివారులోని పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్ఐ తెలిపారు. గత కొన్ని రోజుల నుండి ఆమె కళ్ళుకు బానిసై ఇంట్లో గొడవలు జరగడంతో జీవితంపై విరక్తి చెందే ఈ ఆత్మహత్యకు పాల్పడిందని భర్త పిల్లి కంతన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలి

– డీఎల్ పిఓ సాయిబాబా



రుద్రూర్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) : నర్సరీలో పెరుగుతున్న మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని బోధన్ డిఎల్ పిఓ సాయిబాబా సూచించారు. సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నర్సరీ, కంపోస్టు షెడ్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో పెరుగుతున్న మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని, చనిపోయిన మొక్కల స్థలంలో వేరే మొక్కలను నాటాలన్నారు. అదేవిధంగా కంపోస్టు షెడ్డులో తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఏపిఓ సాయిలు తదితరులు ఉన్నారు.

## నేడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



రాజంపేట ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి):- ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం లోని రాజంపేట మండలంలోని కార్యకర్తలతో నేడు ఉదయం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి విడుదలైన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం అనంతరం మండలంలోని పలు కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు.

## వరి ధాన్యం కోనుగోలు సెంటర్లు ప్రారంభం



రాజంపేట ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): రాజంపేట మండలంలోని ఆర్గొండ ప్రాథమిక సహకార కేంద్రం పరిధిలోని ఎల్లారెడ్డి పల్లి, గుండారం, సిద్ధాపురం గ్రామంలో సివిల్ సప్లయ్ డి టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఒ మౌనిక,సి ఈ ఓ సాయిలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు కార్యకర్తల సస్పెండ్

రాజంపేట ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):- రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బల్వంత్ రావు, గ్రామ అధ్యక్షులు స్వామి తెలిపారు.సస్పెండ్ అయిన వారిలో దగ్గారి స్వామి, జింక భాస్కర్ లను పార్టీ ఆదేశానుసారం నుండి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు బల్వంత్ రావు పత్రిక ప్రకటనలో తెలిపారు.





## పాంపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 1 విద్యార్థులే దేశానికి పునాదులని, క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాంపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నిర్దేశించి ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలలో నిర్వహించే స్వయం పాలన ద్వారా విద్యార్థులకు కొత్త ఉత్తేజంతోపాటు బాధ్యతలు తెలుస్తాయన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ స్వయం పాలనలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయురాలుగా మహేందర్, ఉపాధ్యాయులుగా శ్రీచందన, నవ్య శ్రీ,దీక్షిత ,భాగ్యశ్రీ,మురారి,దీక్షిత్ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా విజయమే ప్రధాన లక్ష్యం: ఆలూరె ..!



జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఆలూరె ఈశ్వర్ ప్రసాద్ అన్నారు. సోమవారం కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కిషన్ రెడ్డిని తన మద్దతుదారులతో మర్యాద పూర్వకంగా కలిశారు. పారిశ్రామికంగా విశిష్ట కలిగిన జహీరాబాద్ ప్రాంతం ఈపాటికి అభివృద్ధిలో శరవేగంగా ముందుకు సాగుతోందని, గత కొన్ని సంవత్సరాలుగా జహీరాబాద్ ప్రాంతాన్ని నిమ్స్ కేటాయించడంతో మరింత అభివృద్ధి పెరిగే అవకాశం పుష్కలంగా ఉన్నాయని మూడోసారి ఎంపిగా భారీ మెజారిటీతో గెలవ బోతున్నారని బీబీ పాటిల్ తో అభివృద్ధి చెందుతుందని ఆలూరె ఈశ్వర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ప్రాంతం మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెంది యువతి యువకు లకు ఉపాధి కల్పించడానికి ఎంతో ప్రయోజనం చేకూరాలని అన్నారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబి పాటిల్ విజయం సాధించడం సత్యమని ఈ విజయంతో యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత అవకాశాలు పుష్కలంగా దక్కనున్న అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో అనేక సంక్షేమ పథకాలు, దేశ భద్రత, అభివృద్ధి, కఠినమైన నిర్ణయాలను సానుకూలంగా చేదించి విజయ వంతంగా కొనసాగించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ విజయ కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం డి ఈ లక్ష్మీ నారాయణ

*డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్లలో మరమత్తులు



జహీరాబాద్, ఏప్రిల్ 01( ప్రజా జ్యోతి న్యూస్ ) 132/33 కెవి సబ్ స్టేషన్లో మరమ్మత్తులు నేపథ్యంలో మంగళ వారం డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమత్తుల కొరకు మంగళవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు డివిజన్ పరిధిలోని రంజోల్, పస్తాపూర్, అల్గోల్, దిగ్వాల్, వెంకటాపూర్, సజ్జాపూర్, మాచనూర్, జరా సంఘం, ఎల్గోయి, జీర్లపల్లి, చీలపల్లి, రాయికోడ్, కర్చల్, మహబద్పూర్, సింగీతం, న్యాల్కల్, హద్నూర్, డప్పురు, చాల్కి ,మెటల్ కుంట, మామిడిగీ, మీర్జాపూర్, సత్వార్, ధనసిరి, బూచినెల్లి, చిన్న హైదరాబాద్, మల్చల్మ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని వినియోగ దారులు గమనించి సహకరించాలని డి ఈ లక్ష్మీనారాయణ కోరారు.

## బిఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారు

జగదేవపూర్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): తెలంగాణలో రాక్షస పాలన అయినా బిఆర్ఎస్ కు గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. సోమవారం మండలంలోని పీర్లపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున ఆలయ ప్రతిష్ఠోత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో 10 ఏళ్ల పాటు బిఆర్ఎస్ రాక్షస పాలన చేసిందని గత ఎన్నికల్లో బిఆర్ఎస్ కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రస్తుతం లోకసభ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ కనుమను కావడం ఖాయం అన్నారు. లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను దీవించాలని స్వామివారిని మొక్కుకున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 16 ఎంపీ సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వంశీలను శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా సీడ్ పరిశ్రమల తనిఖీలు



- మొత్తం సీడ్ పరిశ్రమలు 13 ఉండగా
- సీడ్ పరిశ్రమల పేరుతో మోసాలు గత సంవత్సర విత్తనాలు మీ ఫ్రెష్ చేసి అమ్మకాలు
- హెచ్ఎండిఏ అనుమతులు లేకుండానే సీడ్ పరిశ్రమ గోదాంలు
- కొన్ని సీడ్ పరిశ్రమలకు ఎలాంటి బోర్డులు లేవు
- తనిఖీల పేరుతో పై అధికారులు వస్తే మీడియాకు సమాచారం లేకుండా చేతులు దులుపుకుంటారు

మనోహరాబాద్, ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలో సీట్ పరిశ్రమలను తనిఖీలు చేయకుండా చేతులు దులుపుకుంటున్న సంబంధిత అధికారులు. వచ్చే వర్షాకాలానికి రైతులకు సంబంధించిన విత్తనాలు తయారు చేసే పరిశ్రమలలో తనిఖీలు చేయాల్సిన అధికారులు. జాడే లేకుండా పోయింది ఇదిలా ఉంటే కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, గ్రామ శివారులలో మొత్తం 13 సీడ్ పరిశ్రమలు ఉన్నాయి. కొన్ని సీడ్ పరిశ్రమలకు రైతులకు సంబంధించిన ఏ విత్తనాలు తయారు చేస్తున్నారు. పరిశ్రమలకు బోర్డులు లేకుండా పోయాయి. ఇక్కడి సీడ్ పరిశ్రమలలో వరి మొక్కజొన్న పత్తి మిర్చి తయారు చేసే పరిశ్రమలు ఉన్నాయి. ఏ సీడ్ పరిశ్రమలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. గతంలో ఓసీడ్ పరిశ్రమ గ్లైసిడ్ పత్తి విత్తనాలు తయారు చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసిన దాఖలాలు ఉన్నాయి. రైతులకు మేలు జరిగేటట్లుగా అధికారులు బాధ్యతయుతంగా తనిఖీలు చేయకుండా చేతులు దులుపుకొని వారి వద్ద నుంచి ముడుపులు తీసుకుంటున్నట్లు ప్రాథమిక సమాచారం. వర్షాకాలం వచ్చేసరికి రైతులు పంటలు వేయాలంటే ఏ విత్తనాలు మొలకెత్తుతాయో మొలకెత్తుతాయో అన్న దిగులతో రైతులు ఉంటారు. కొన్నిచోట్ల రైతులు విత్తనాలు కొనుగోలు చేసి నాటిన తర్వాత మొలకెత్తకపోని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వేల రూపాయలు పెట్టుకుంటున్న రైతులను కొన్ని పరిశ్రమలు నకిలీ విత్తనాలు అమ్ముతూ పక్కదారి పట్టిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వీటన్నిటికీ అంతట కారణం సమయానికి సీడ్ పరిశ్రమలను సంబంధిత అధికారులు తనిఖీ చేయలేకపోవడమే అని రైతులు వాపోతున్నారు. ప్లాంటేషన్ పేరుతో కొన్ని సీట్ పరిశ్రమలు మేము ఎలాంటి విత్తనాలు తయారు చేయడం లేదని చేతులు దులుపుకుంటున్నారు. సీడ్ పరిశ్రమలను పై అధికారులు తనిఖీ చేయడానికి వస్తే మీడియాకు సమాచారం లేకుండానే సీడ్ పరిశ్రమ యజమానిని ఆఫీసుకు వచ్చి కలవాలంటూ వాళ్ళ అధికారులు తెలుపుతున్నట్లు ఉన్న సమాచారం. సీడ్ పరిశ్రమలను ఎందుకు తనిఖీ చేయడం లేదంటే సంబంధిత అధికారులకు తమ వంతు వాటా వెళ్తుందని పలువురు ప్రజలు చెబుతున్నారు. కొన్ని సీడ్ పరిశ్రమ ల గోదాములకు ఇలాంటి హెచ్ఎండిఏ అనుమతులు లేవు. యదేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ గోదాములు నిర్మించి సీడ్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని సీడ్ నాణ్యమైనవి అంటూ నకిలీ సీడ్ తయారు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కొన్ని ఇబ్బందుల వల్ల అమ్మలేని విత్తనాలను సీడ్ పరిశ్రమలు రైతులను మోసం చేస్తూ రీ ఫ్రెష్ చేసి ఇతర రాష్ట్రాలకు రైతులకు అమ్మకాలు జరుపుతున్నారు.

## పేదింటి వదువుకు పుస్తే మెట్టెలు పంపిణీ



దౌల్తాబాద్/ రాయపోల్ ఏప్రిల్1 (ప్రజా జ్యోతి);ఇంటి పెద్దదిక్కులేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసి పెళ్లికి తమ వంతు సహకరం అందించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో నిరుపేద వధువు బైండ్ల అంజలి వివాహానికి పుస్తే మెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన బైండ్ల కవిత-యాదగిరి దంపతుల కూతురు అంజలి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు. ఈ దంపతులకు కూతూరు, ఒక కుమారుడు ఉన్నారు. అంజలి తండ్రి యాదగిరి 10 సంత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు. అస్సలే నిరుపేద కుటుంబం ఆడబిడ్డ పెళ్ళి చేయాలంటే తలకు మించిన భారంగా ఉంటుంది. అంజలి వివాహానికి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున పుస్తె మెట్టేలు అందజేయడం జరిగింది. ఇంకా మానవతావాదులు ఎవరైనా ఉంటే నిరుపేద వివాహానికి సహాయం చేయగలరని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అయేషా పర్వీన్, గ్రామస్తులు బైండ్ల నరేష్, సుధాకర్, బాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మర్కూక్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాలు విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీడీవో అఫ్జల్ ఉద్దీన్, ఏవో నాగేందర్ రెడ్డి, ఏపిఎం కిరణ్ పేర్కొన్నారు. మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని ప్రైవేటు దళారుల చేతులలో మోసపోకుండా ఉండేందుకు ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శివికాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జగదేవపూర్, ఏప్రిల్1(ప్రజాజ్యోతి): జగదేవపూర్ : మండలంలోని చాట్లపల్లి జగదేవపూర్ గ్రామాలలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మండల ప్రత్యేక అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీద ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం ఈ యాసంగి సీజన్లో 10,303 ఎకరాలలో వరి సాగు చేయడం జరిగిందని ఇంకొక్క పది పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందని కానీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగానే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని మండలంలో మొత్తం 15 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో 3 ఐకేపీ సెంటర్ల ద్వారా మరియు 12 పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 11 వ ఏది నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వరి మద్దతు ధర క్వింటాలకు రూ.2203లకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ శ్రీనివాస వర్మ, ఏపీవో ఆనంద్, మండల వ్యవసాయ అధికారి వసంత రావు, ఆర్ ఐ నాగరాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కృష్ణ మూర్తి, ఖలీల్ పంచాయతీ కార్యదర్శి సాయిబాబా పిఎసిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :- తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ మెడికల్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన డైరీని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉద్యోగుల సంఘాల నాయకులు సహకరించి జిల్లాను రాష్ట్రస్థాయిలో నిలిపేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండయ్య, ఎ ఓ రవీందర్ రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు శబ్ద ప్రకాష్, జమీరుద్దీన్, సూర్యప్రకాష్ గౌడ్, కాసిం, మాణిక్యమ్మ, డిప్యూటీ డెమో నవీన్ రాజ్ కుమార్ , టీఎన్జీవో మెడికల్ వింగ్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు పాల్గొన్నారు

## దళారులను నమ్మి రైతులెవరు మోసపోవద్దు

తొగుట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)తొగుట మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ డిఆర్డిఓ మధుసూదన్, ఎపిఎం ముగ్దం అలీ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి మోహన్, పి ఆర్ ఏఈ రామకృష్ణారెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి A గ్రేడ్ మద్దతు ధర 2203/- రూపాయలు, B గ్రేడ్ 2183/- రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమశాతం 17 మించకుండా ఉండేలా చూడాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రైతులందరు ముందుగా ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ధాన్యం కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షురాలు మమతా,స్వర్ణలత, సీసీ రజని, శ్రీనివాస్ రెడ్డి, మంగ లు, పంచాయతీ కార్యదర్శి అశ్విని రైతులు పాల్గొన్నారు.



## వెంకట్రామిరెడ్డి భారీ ఓట్ల మెజార్టీతో గెలుపు కాయం



చిన్నకోడూర్ ,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి): మెదక్ గడ్డ గులాబీల పార్టీకి అడ్డా బీ.ఆర్.ఎస్ .వి పార్టీ మండల అధ్యక్షులు గుజ్జ రాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా వెంకటరామిరెడ్డి నీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాలో అసెంబ్లీ స్థానాలను మొన్నటికి మొన్న జరిగిన ఎన్నికలలో టిఆర్ఎస్ కైవసం చేస్తుందని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంటు స్థానంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. నాడు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు బ్రహ్మరథం పెట్టిన ప్రజలు నేడు వెంకటరామిరెడ్డిని భారీ మెజార్లతో గెలిపిస్తారని భీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ నేతృతంలో గులాబీ జెండా గుబ్బళింపు కాయమన్నారు .కాంగ్రెస్ పార్టీ కలబొల్ల మాటలను ప్రజలు నమ్మారని. అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. సిద్దిపేటలో కలెక్టర్ గా పని చేసిన ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంకటరామిరెడ్డి ప్రజలందరినీ సుపరిచితుడుని అని ఈ ప్రాంత ప్రజలందరూ ఆశీర్వాదం ఆయనపై ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## లక్ష ఓట్ల మెజారిటీతో నీలం మధు గెలుపు ఖాయం



తొగుట ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి): లోకసభ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని దుబ్బాక నియోజకవర్గ సేవా దల్ అధ్యక్షుడు తిమ్మకపల్లి మాజీ సర్పంచ్ మధస్ రాములు గౌడు అన్నారు సోమవారం నాడు వారు తోగుట లో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు పేదలకు ఎంతో దోహద పడుతుందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను దృష్టి పెట్టుకొని నీలం మధును ఎంపిక చేయడం గొప్ప విషయమని అన్నారు నీలం మధుని ఎంపీగా గెలిపించి సిఎం కు గిఫ్టుగా ఇస్తామని అన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని సన్మానించిన నరేష్



జగదేవపూర్: ప్రజాజ్యోతి: పీర్లపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన మల్లికార్జున స్వామి ఆలయాన్ని సోమవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జపాన్ కరాటే అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ బి నరేష్ ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ సభ్యులు సిహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఏసుక్రీస్తు పునరుత్థాన దినములు



చిన్నకోడూర్, ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి): చౌడారం ,మాచాపూర్, అనంతసాగర్,రామునిపట్ల పలు ఆయా గ్రామాలలో ఘనంగా వేస్తుక్రీస్తు పునరుత్థాన దినములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పాస్టర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గుడు ఫ్రై ,డే, నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చర్చిలలో ప్రత్యేక గుడి ఫ్రై, డే సందర్భంగా భక్తులందరూ ఉపవాసంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకుంటామన్నారు. ఉదయం శిలువను ఊరయించి మధ్యాహ్నం వరకు ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు ప్రాణాతాగం చేసిన రోజు లోక పాపములను పోగొట్టుటకు శీలవను ఎక్కాడు రెవరెండ్ .జి .దినేష్ పాస్టర్.దైవ సందేశం వినిపించారు.యేసయ్య సందర్భంగాభక్తిగీతాలుఆలోచించారు. ఆయా గ్రామాలలో చర్చి ప్రాంతం అంత కిటకిటలాడింది. ప్రార్థనలతో భక్తులు ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కూచిపూడి కళాకారుడు అభిలాష్ రెడ్డికి ఆదియోగి అవార్డు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: వేములవాడ లో జరిగిన ఉగాది పురస్కారాలు వేడుకలలో పాల్గొన్న సిద్దిపేట నాట్యమయూరి కూచిపూడి అకాడమీ విద్యార్థులు సోమవారము మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన కల్చరల్ డాన్స్ ఫెస్టివ్ లో సిద్దిపేట నాట్యమయూరి కూచిపూడి అకాడమీ విద్యార్థులు అలరించారు. వారి ప్రదర్శనకి గాను కూచిపూడి కళాకారుడు,డాక్టర్ కళా అశోక్ మాస్టర్ అభిలాష్ రెడ్డికి "ఆదియోగి అవార్డు"మరియు పాల్గొన్న విద్యార్థులకి "నటరాజ స్వామి అవార్డు" ఇవ్వడం జరిగింది.

## ఒకే మాసంలో ముగ్గురు మహనీయుల జ్ఞాపకాలు

### -ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రజాసంఘాల డిమాండ్

తాండూర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి : ఏడాదిలో వచ్చే 12 నెలలలో ఏప్రిల్ మాసం అత్యంత ప్రసిద్ధి చెందిందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్ర, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బలరాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి జ్యోతిబా పూలే సంఘం అధ్యక్షులు ఎం రఘుపతి, జై భీమ్ విస్తరణ కమిటీ అధ్యక్షుడు జే నరేష్, దళిత సేన అధ్యక్షుడు డి రాజ్ కుమార్, బాబు జగ్జీవన్ రావు సంఘం నాయకులు సిహెచ్ రవిలు గుర్తు చేశారు. ఇట్టి



మహనీయుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్ జీవన్ రాం జయంతి కాగా, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబా పూలే జయంతి,ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉండటం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ నెలలో జరిగే ముగ్గురు మోహాలీల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారిగా లేరుగా నిర్వహించడంతోపాటు ప్రజలకు మహనీయుల చరిత్ర పూటలను వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చేశారు. ఇంతకీ మహనీయులకు జన్మనిచ్చిన భారత దేశం భారతమాత ముద్దుబిడ్డలుగా ఎన్నో ఆశయాలు నెరవేర్చిన మహనీయుల చరిత్ర పూటలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఏప్రిల్ మాసంలో ముగ్గురు మహనీయులకు అత్యంత పవిత్రమైన దినముగా పాటించడమే కాకుండా అధికారికంగా జయంతి ఉత్సవాలను జరిపించి ఈ నెల రోజులపాటు ప్రతి ఒక్కరికి తెలియజేసి బాధ్యతలు ప్రజా సంఘాలతో పాటు ప్రభుత్వం సైతం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వై రాములు ఎం నర్సింలు వెంకట్ వై దస్తప్ప తదితరులు ఉన్నారు.

## ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో?

### - 12:30 ఐన తలుపులు తెరుచుకోని పశువైదశాల

నవాబుపేట్ ఏప్రిల్1( ప్రజా జ్యోతి) ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి సోమవారం12:30 గంటలవుతున్న నవాబుపేట మండల కేంద్రంలోని పశువైద్యశాల (తాళం) తలుపులు తీయకపోవడం ఒక సిబ్బంది కూడా లేకపోవడం విడ్డూరమని ప్రజలు అంటున్నారు.మూగజీవాలకు వైద్యం అందించవలసిన పశువుల



వైద్యాధికారులు అధికారులు ఈ విధంగా నిర్లక్ష్యం చేస్తే చాలా ఇబ్బందికరంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉండవలసిన వైద్య అధికారితో పాటు కనీసం అటెండర్ కూడా సోమవారం రోజు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పశు వైద్యం డాక్టర్ ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారు తెలియదని ఈ మండుటెండలో లో మేము పశువైద్యశాల దగ్గరకు వచ్చి నిరాశతో వెళ్లడం జరుగుతుందని ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యశాల వైద్యానికి ప్రజలందరికి అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అంటున్నారు.

## వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### - అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి): వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.



సోమవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో త్రాగునీటి సరఫరాపై వివిధ కాలనీలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని బిటిఎస్ కాలనీలో పర్యటించి గ్రామంలో పర్యటించే క్రమంలో సంప్ హౌస్ ను పరిశీలించారు. ఎక్కడ కూడా మురుగునీరు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ లు వున్నారు.

# ప్రశాంతవంతమైన జీవితం కోసమే క్రైస్తవ్యం

### -ఈస్టర్ పండుగతో మా జీవితం సుఖాంతం -మారుమనుస్సు పొందిన క్రైస్తవులు

తాండూర్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :- ప్రశాంతవంతమైన జీవితం గడిపిందుకే ఏసుక్రీస్తు మార్గంలో పయనిస్తున్నామని పలురు క్రైస్తవ్యం స్వీకరించిన భక్తులు పేర్కొన్నారు. ఆదివారం రోజు ఈస్టర్ పండుగను పురస్కరించుకొని తాండూరు పట్టణం ఎన్టీఆర్ కాలనీ సమీపులో కొనసాగుతున్న యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం సంఘ కాపరి విక్టర్ ఆధ్వర్యంలో మారుమనస్సు పొంది బాప్తిసము స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న మాకు ప్రశాంతవంతమైన జీవితాన్ని గడిపేందుకు పునరుద్ధానుడైన ఏసుక్రీస్తు ప్రభువు వారి మార్గ నిర్దేశం మాకు ఎంతగానో ఆదర్శమన్నారు. లోక రక్షకుడు మన ప్రభువైన ఏసుక్రీస్తు ప్రభువు వారి సంఘ కాపరి అయిన వ్యక్తిది మోజస్ నిర్వహించే ఏసుప్రభు పరిచర్యలు సరైన మార్గము ప్రార్ధన మందిరంలో పునరుత్థాన దినంన మా పాపక్షమాపణను




ఒప్పుకొనుచు మేమందరం పాప క్షమాపణ కోసం బాప్తిసం పొందుటకు మా అంగీకారంతో నిర్ణయించుకోవడం జరిగింది అన్నారు. మాకు ప్రశాంతవంతమైన జీవితంతో పాటు సుఖాంతవంతమైన ప్రయాణం సాగించేందుకే బాప్తిసం తీసుకున్నామని సంఘ ప్రతినిధులు రాజేశ్వరి, నర్సమ్మ,పలువురు క్రైస్తవులు బాప్తిస కార్యక్రమంలో పాల్గొందారని సంఘ కాపరి వ్యక్తులు మోజెస్ చెప్పారు. బాప్తిసం అనేది ప్రతి ఒక్క మానవునికి అవసరమని సంఘ కాపరి కత్తి విక్టర్ మోజస్ వెల్లడించారు. కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు కూడ మారుమనస్సు పొంది పాపా క్షమాపణను మనస్పూర్తిగా ఒప్పుకుంటూ ఆది నుంచి అంతము వరకు పరిశుద్ధముగా జీవిస్తామని బహిరంగ తీర్మాన ప్రక్రియను ఒప్పుకుంటే పరిశుద్ధమైన గ్రంథంలో ఉన్న ఆజ్ఞలను ఏసయ్య మాటలను అనుసరిస్తూ అంతము వరకు నిలకడగా ఉంటామనే విశ్వాసంతో అడుగులు వేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిదర్శనం బిజెపి

### ప్రజలకు అన్నం పెట్టే ప్రభుత్వం మోడీ సర్కార్

యాలాల్ ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి అందులో భాగంగా యాలాల మండల వ్యాప్తంగా చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం వివిధ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల ఎంపీపీ బాలేశ్వర గుప్తా కార్యక్రమ బాధ్యతలను తీసుకొని కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు.

ఈ సందర్భంగా చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామం లబ్ధి పొందిందన్నారు. గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన కార్యక్రమాలను తాము చేసినట్టుగా ఇక్కడి రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తూ అభివృద్ధి శరవేగంగా ముందుకు పోతుందన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్య సేవలను దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అందిస్తుందన్నారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బిజెపి ముందుకు అడుగులు వేస్తుందన్నారు. అందరికీ అన్నం పెట్టిన ప్రభుత్వం మన మోడీ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు తమ పబ్బం గడుపుకోవడానికి బిజెపి పై అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. అనంతరం ఎంపీపీ బాలేశ్వర్ గుప్త మాట్లాడుతూ... బిజెపికి ఓటు వేయడం ద్వారా మన ప్రాంతమే కాకుండా యావత్ భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. గ్రామాలలో వేసిన సిసి రోడ్ల నిర్మాణ ఖర్చు కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ కూడల్లో వేసిన ఐమాక్స్ లైట్లు కూడా కేంద్ర ప్రభుత్వమే వేయించిందన్నారు. రేషన్ ద్వారా ఇచ్చే బియ్యాన్ని ఉచితంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు అందించడం లేదన్నారు. ప్రజల కష్టసుఖాలు పట్టించుకోని కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్రభుత్వాలకు తగిన



గుణపాఠం చెప్పి ప్రజా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిజెపికి పట్టంకట్టి లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ కృష్ణ, సీనియర్ నాయకులు రమేష్, రాఘవపూర్ శ్రీనివాస్, సంగం వెంకటయ్య, మీది కేరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్01(ప్రజా జ్యోతి): పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇ.వి.ఎం. యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అసెంబ్లీ లెవల్



మాస్టర్ ట్రైనర్స్, జిల్లా లెవల్ మాస్టర్ ట్రైనర్స్ కు సూచించారు. సోమవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశం లో పోలింగ్ విధులు నిర్వహణ పై ట్రైనర్స్ కు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా శిక్షణా పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఇ.వి.ఎం. యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై అవగాహన పొందాలని అన్నారు. పోలింగుకు ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. పి ఓ డైరీ,17-సిలో పోలింగ్ వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు



సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ఎ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీరందరూ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 డి ద్వారా వివరాలు ఇవ్వాలని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, అందుకు గాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,3 తేదీలలో బాయ్స్ జూనియర్ కళాశాల నందు, పరిగి నియోజకవర్గం లో 2,3 తేదీలలో జిల్లా పరిషత్ బాయ్స్ స్కూల్ నందు, తాండూర్ నియోజకవర్గం 3,4 తేదీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, కొడంగల్ నియోజకవర్గం లో 3,4 తేదీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పి ఓ లు, ఎ పి ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్ కు శిక్షణ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్ పి సి ఇ ఓ సుధీర్,కార్మిక శాఖఅసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రావు, ఎన్నికల విభాగం శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నీటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వాటర్ ప్లాంట్ యజమానులు...

### అక్రమ వాటర్ ప్లాంట్లను వెంటనే తొలగించాలి...

### పాపి రెడ్డి నగర్ బస్తీలోని వాటర్ ప్లాంట్లను తొలగించాలంటూ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించిన స్థానికులు...

కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) : అసలే వేసవి కాలం, పైగా నీటి ఎద్దడి ఎదుర్కుంటున్న కూకట్ పల్లి మండల పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమ వాటర్ ప్లాంట్ల నిర్వహణతో బస్తి వాసులు మరింత నీటి కష్టాలు ఎదురుకుంటున్నారు. అరా, కోర వస్తున్న నీరు వ్యాపార కేంద్రాలుగా మారిన వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు తోడేస్తూ నీటిని విక్రయిస్తూ సొమ్ముచేసుకోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి నీటి కొరత ఏర్పాడి బస్తి వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో ఉన్న బోర్లు సైతం ఎండిపోతున్నాయి. ఇంట్లో ఎవరైనా బోరు వేయాలంటే కినీసం 1000 నుండి 1500 ఫీట్ల వరకు వెళ్లాల్సి వస్తుంది. ఇప్పటికే బస్తీలో ఉన్న వాటర్ ప్లాంట్ల కు తోడుగా రోడ్ నెం.16, బ్లాక్ ..సిలో మరో నూతన వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి ఎద్దడికి అడ్డుగా మారిన వాటర్ ప్లాంట్లను తక్షణమే తొలగించాలని బస్తి వాసులు డిమాండ్ చేశారు. ఇదే విషయమై సోమవారం బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని కలిసి వినతి పత్రం అందిస్తూ విన్నవించుకున్నారు. అదే విధంగా కూకట్ పల్లి మండల తహశీల్దార్ స్వామికి ఫోన్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ , సిహెచ్ రామకృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి , శంకర్ రెడ్డి ,వీరన్న, కృష్ణారెడ్డి ,సత్యనారాయణతో పాటుగా బస్తి వాసులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.



## దేశ ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు:బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీకి పోటీయే లేదన్నారు చేవెళ్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా తాండుర్ నియోజకవర్గంలోని యాలాల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు.యాలాల్ మండలం కేంద్రంతో పాటు రాసనం,పగిడల్, భాగ్యపల్లి క్రాస్ రోడ్, రాఘవాపూర్ తదితర గ్రామాల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీకి పోటీయే లేదన్నారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో మోడీ నాయకత్వంలోని బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించి మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.దేశ ప్రజలంతా మరోసారి మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన చెప్పారు.దేశంలోని నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి పథంలో నడిపించడానికి నరేంద్ర మోడీ



ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కరోనా సమయంలో కోట్లాది మంది భారతీయులకు ఉచితంగా వ్యాక్సిన్ అందించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. దేశంలో విద్యా వైద్యం కోసం బిజెపి పాలిత రాష్ట్రాలు పెద్ద మొత్తంలో నిధులను కేటాయిస్తున్నాయని కానీ గతంలో పాలించిన బిఆర్ఎస్ తెలంగాణలో విద్యా వైద్యాన్ని నిర్లక్ష్యం చేసిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను తన గొప్పలుగా చెప్పుకుంటూ కెసిఆర్ పాలించారని ఆయన విమర్శించారు.రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి కొత్త ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించడం ద్వారా మోడీ ప్రభుత్వం ఏర్పాటుకు జీవితం అందించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తోపాటు సీనియర్ నాయకులు రమేష్, రజనీకాంత్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 7 రోజుల్లో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -01:** రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్ఫాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ కోరారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సుల్తానాబాద్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే లోకసభ ఎన్నికల్లో మహిళలకు

# అన్ని రాజకీయ పార్టీలు 33% సీట్లు కేటాయించాలి




**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) :** వచ్చే లోకసభ ఎన్నికల్లో మహిళలకు అన్ని రాజకీయ పార్టీలు 33% సీట్లు కేటాయించాలని మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష అన్నారు. సోమవారం ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత లోక్ సభలో 15% మహిళలు ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని, రాజ్యసభలో 13 మంది శాతం మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర శాసనసభలో 8 శాతం మంది మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. ఇంతకంటే ఏమైనా దారుణం ఉందా అని సురక్ష ఆమె మనోవేదనను వ్యక్తం చేశారు. మహిళా అభ్యున్నతి ఎలా జరుగుతుందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల్లో కానీ, లోకసభ ఎన్నికల్లో కానీ గడిచిన కాలంలో ఏ పార్టీలు కూడా మహిళలకు ఏమాత్రం న్యాయం చేయలేదన్నారు. మహిళలకు ఎలాంటి అవకాశాలుకల్పించకుండా దాటవేయడం శోచనీయమన్నారు. ఇప్పటికయిన వచ్చేలోక్ సభ ఎన్నికల్లో మహిళలకు కనీసం 33%సీట్లుకేటాయించాలన్నారు. చట్టాలు చేసే లోక్ సభలో మహిళలు ప్రాతినిత్యం అధికంగా ఉంటేనే మహిళా హక్కులు సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఈనాడు పురుషులకు సమానంగా ఉన్న మహిళలు 50% గా ఉండే రిజర్వేషన్ 2023లో బీసీ మహిళలకు న్యాయం చేకూరలేదని బీసీ మహిళలకు న్యాయం జరగాలంటే బీసీలకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దేశ కుల,జన గనన జరగాలని మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం రైతులకి ఇచ్చిన హామీలు అమలు చేయాలి




2లక్షల రుణమాఫీ ఎక్కడ ?

కౌలు సహాయం మరిచారు

బీజేపీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు

**జమ్మికుంట,ఏప్రిల్1( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినప్పటికీ రైతంగానికి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయడంలో విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మండిపడ్డారు.. సోమవారం రోజు జమ్మికుంట మండల తహశీల్దార్ కార్యలయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ యాసంగి పంట కు మద్దతు రేటుతో పాటు బోనస్ కూడా ఇవ్వాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని,కౌలు రైతులను గుర్తించి ఎకరానికి 15000 ఇవ్వాలని,పంట కొనుగోలు విషయంలో ఎలాంటి కోతులు లేకుండా కొనుగోలు చేయాలని,పంట బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శులు పుల్లూరు ఈశ్వర్, రామిడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పైండ్ల మోహన్ రెడ్డి, నాయకులు గాజుల తిరుపతి, గణేష్, సదానందం, కట్కూరి ఉమారెడ్డి, రమేష్ 2లక్షల రుణమాఫీ ఎక్కడ ? తదితరులు పాల్గొన్నారు..

# ఐకెపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మల్యాల, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి) :** మల్యాల మండలం ముత్యంపేట,తాటిపెల్లి గ్రామాలలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో సెర్ప్ ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యం 2,203 రూ,కామన్ గ్రేడ్ ధాన్యం 2,183 రూ మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని,దళాలురులను నమ్మి రైతులు మోసపోవద్దని,సెంటర్స్ కు ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి,తాలు,తప్పు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని,నిర్వాహకులు వరుస క్రమం తప్పక పాటించాలని,రైతులకు నీడ,మంచి నీటి వసతి కల్పించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జిలు కృష్ణ మోహన్, గంగరాజం, వివో, ఓబిలు గంగ, లత, వివోఏలు సుధ, సుమలత, నర్మద, గంగాదేవి, రజిని, గంగరాజు, సరిత, సిబ్బంది లక్మి నారాయణ, రైతులు, నిర్వాహకులు పాలుకొన్నారు.



# ఎస్ఐకి వాలీబాల్ క్రీడాకారులు సన్మానం



**రామగిరి (మంథని) ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** రామగిరి ఎస్.ఐ గా పని చేసి బదిలీపై వెళ్లిన కటికె రవిప్రసాద్ ను సోమవారం వాలీబాల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ప్రతీ రోజు సెంటినరీ కాలనీ లోని సింగరేణి రాణి రుద్రమదేవి స్టేడియంలో ఎస్.ఐ రవిప్రసాద్ రన్నింగ్ చేస్తూవుంటాడు. ఈ క్రమంలో గోదావరి ఖని కి బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఎం.పీ ల సంఘం అధ్యక్షుడు బోద్దుల జగన్,పీవీరావు,బుద్దుల.రవీందర్, పోరండ్ల శ్రీకాంత్, తన్నీరు ప్రదీప్, గుండారం శ్యామ్, కుంట. చక్రి,కాసిపేట. రాము, ప్రణయ్, పిట్ల.రాజశేఖర్,కలికోట బ్రహ్మ%శీ% తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులను ఘనంగా సన్మానించిన న్యాయవాదుల సంఘం నాయకులు



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ లో సోమవారం ఎన్నికల అధికారులను ఇటీవల బార్ అసోసియేషన్ సంఘ సభ్యులుగా ఎన్నికైన సభ్యులు సన్మానించారు. సోమవారం మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, నూతన కార్యవర్గం బాధ్యతలు తీసుకొని ఎన్నికల అధికారులు అయిన మగ్గిడి వెంకట నరసయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్, నల్ల రాజేందర్ లను నూతన కార్యవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, జాయింట్ సెక్రెటరీ జగన్, కోశాధికారి శెట్టి రాజు, స్పోర్ట్స్ సెక్రెటరీ మగ్గిడి హరి భూషణ్, లైబ్రరీ సెక్రెటరీ కోట రాజారెడ్డి, కల్చరల్ సెక్రెటరీ మగ్గిడి నరసయ్య, సీనియర్ కార్యవర్గ సభ్యులు వజ్జల శ్రీనివాస్, సురభి అశోక్, సత్యనారాయణ, జూనియర్ కార్యవర్గ సభ్యులు మన్నే గంగాధర్, వాల్గోట్ మహేష్, కొమిరెడ్డి శేషు, లేడి రిప్రెజెంట్ స్రవంతి లు బాధ్యతలు తీసుకున్నారు.

### మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చన్నారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. అదికారులు,సిబ్బంది సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమా మహేశ్వర రావు ,సి.ఐ నవీన్, ఎస్.ఐ చిరంజీవి తో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**సుల్తానాబాద్ ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో సీఈవో బూరుగు సంతోష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కథలాపూర్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):** సెర్ఫ్ ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని సిరికొండ, కథలాపూర్, తక్కలపెల్లి, భూషణ్రావుపేట, చింతకుంట, పెగ్గర్ల, దూలూరు, తాండ్రియాల, అంబారిపేట, పోతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి.పి.ఎం వనజ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం నరహరి, సీసీలు అంజయ్య, అశోక్, విజయనిర్మల, రాజు, ఆయా గ్రామాల వివోఏలు, వివో అధ్యక్షులు, మహిళలు రైతులు పాల్గొన్నారు.

### నూతన ఆలయంలో పూజలు

# చేపట్టిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్1, ప్రజా జ్యోతి:-** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ శ్రీ లక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్యస్వామి ఆంజనేయ శివపార్వతి నాగదేవత మదనం పోచమ్మ విగ్రహ గజస్తంభ శిఖర యాత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మాజీ సర్పంచులు తుల మనోహర్రావు కోమల మల్లమ్మ మాదాసి సతీష్ శ్రీపతి మొగిలయ్య గౌడ్ ఆరెల్లి సుజాత రమేష్ మంద వెంకన్న గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తుంది

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రోడ్డ రామచంద్రం




**సిరిసిల్ల, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** రాజ్యాంగ హక్కులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రోడ్డ రామచంద్రం అన్నారు. న్యాయం స్వేచ్ఛ సమానత్వం శుభరాత్రి మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందిస్తే మన దేశాన్ని సర్వసత్తాక సౌమ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా నిర్మించుకున్నామని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలు పునాదులు అవుతున్నాయని తెలిపారు. జీవించే హక్కు మాట్లాడే హక్కు కోల్పోతున్నామని, ప్రజలను కులాలుగా, మూలాలుగా విడగొడుతూ మనువాద వారసత్వాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తుందని, కార్పొరేట్ ఆర్థిక విధానాల దుష్ఫలితాల వల్ల పేద, ధనిక వర్గాల మధ్య రోజురోజుకి దూరం పెరుగుతుందని అన్నారు. ఆహార అలవాట్లపై జాతీయ వాదం పేరుతో, దళిత మైనారిటీ వర్గాలపై జరిగిన దాడుల నుండి మణిపూర్ లో జరిగిన మహిళలను వివస్త్ర చేసిన సంఘటన వరకు బీజేపీ పాలన నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ఎలుక దేవయ్య, నాలుక సత్యం, రోడ్డ రామచంద్రం, నీరెడ్డి శ్రీనివాస్, మంగ కిరణ్ రెడ్డి, మల్ల భాను, పండగ శేఖర్, రాకేం అనిల్, కొంపెల్లి విజయ్ కుమారు, తిరుమల ప్రవీణ్, కొంపెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతి యుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి




**వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** వేములవాడ రూరల్ మండల పరిధిలో గల అన్ని రాజకీయ పార్టీల నాయకులతో రానున్న పార్లమెంట్ ఎన్నికలపై డిఎస్పీ నాగేంద్ర చారీ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని అనుసరించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించాలని, గతంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించిన విధంగా గానే రానున్న ఎన్నికలు కూడా సహకరించి ప్రతీ ఓటరు స్వచ్ఛందగా, నిర్భయంగా ఓటు వేయ టంలో సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఒకరిపై ఒకరు బేదాభి ప్రాయాలకు పోకుండా సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీల గురించి కానీ, నాయకుల గురించి కానీ అభ్యన్తకర పోస్టులు పెట్టకూడదు అని, ప్రతీ ఒక్కరు చట్టానికి లోబడి, ఎన్నికల నియమావళిని పాటించాలి , చట్ట పరిధి దాటితే కేసులు నమోదు చేస్తామని, అని భవిష్యత్తులో ఇట్టి కేసుల వల్ల ఇబ్బందులకు గురి కావద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..?

### మీ ఆరోగ్యం అంతే సంగతి తస్మాత్ జాగ్రత్త....

ఖమ్మం ఏప్రిల్ 1,ప్రజా జ్యోతి.

ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యూరీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి



ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది.కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది.అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది.ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్‌ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## నవోదయ స్కూల్ ప్రవేశానికి లాస్య ఎంపిక

### ఆనందంలో తల్లిదండ్రులు

ముదిగొండ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)

మండలపరిధిలో మేడేపల్లి గ్రామానికి చెందిన నూకల లాస్య ఐదవ తరగతి విద్యనభ్యసిస్తుంది.పాలేరు నవోదయ పాఠశాలలో విద్యనభ్యసించాలంటే ఆరో తరగతి ప్రవేశానికి పరీక్ష ప్రభుత్వం నిర్వహిస్తుంది.లాస్య ఆరో తరగతి



లాస్య ( ఫైల్ ఫోటో) కోమల్ గౌడ్ (ఫైల్ ఫోటో) నూకల లాస్య (ఫైల్ ఫోటో)

నవోదయ ఎంట్రన్స్ కు కూసుమంచి లో ఇష్టంతో కోచింగ్ తీసుకొని,కష్టపడి నవోదయ పరీక్షలు రాసే ఉత్తీర్ణత సాధించి లాస్య నవోదయ స్కూల్ ప్రవేశానికి ఎంపికైంది.లాస్య తల్లిదండ్రులు రమణ,మణి కూతురు చదువుకే వ్యయ ప్రయాసలకోర్చి లాస్య చదువు,ఎంట్రన్స్ పరీక్ష కోసం ఎంతో తపించి నిర్విరామంగా కృషి చేశారు. కృషి దగ్గ ఫలితం కూతురు లాస్య సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయటంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు.ఎంట్రన్స్ లో ఉత్తీర్ణశాతం సాధించి నవోదయ పాఠశాల ప్రవేశానికి ఎంపికైన లాస్యను తల్లిదండ్రులు గ్రామస్తులు,సోమవారం అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.నవోదయ పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యా వరకు చదువు కొనసాగించవచ్చు.కాగా బాణాపురం గ్రామానికి చెందిన మరికంటి కోమల్ గౌడ్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ఎంట్రెన్స్లోఉత్తీర్ణశాతం సాధించి ఎంపికయ్యారు. నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపికైన కోమల్ గౌడ్ ను బాణాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మాధవరావు,తల్లిదండ్రులు,గ్రామస్తులు, అభినందించి,శు భాకాంక్షలు తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్సై కొండలరావు

తల్లాడ, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నూతనకల్ ప్రీమియర్ లీగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను తల్లాడ ఎస్సై కె. కొండలరావు





ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందుండాలని చెడు అలవాటులకు దూరంగా ఉంటూ, గ్రామ గ్రామ అభివృద్ధిలో యువత భాగ్యస్వామ్యలు అవ్వాలని ఆయన కోరారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణపు వెంకటయ్య, వరి కొల్లి రమేష్, ఎన్. పి .ఎల్ టోర్నీమెంట్ నిర్వాహకులు సలీం సుందర్,వంశీ,నెల్లూరి అనిల్,ఉదయ్ కిరణ్, తరుణ్ సాయి, క్రికెట్ ప్లేయర్స్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# గమ్మత్తైన పానీయం..

# గోలి సోడా!

## మార్కెట్‌లో కనుమరుగవుతున్న నాటి గోలి సోడా..!



గోలీ సోడా... ఆ పేరే ఓ ఎమోషన్... తల్లిదండ్రులను బ్రతిమిలాడి కొనుక్కున్న పిల్లలకు వరల్డ్ కప్ గెలిచినంత సంబరం... ఇదే సమయంలో అరే అబ్బాయ్ పనిలో పనిగా నాకు ఒకటి కొట్టారా... ఏంటో పొద్దున్నుంచి తిన్నది అరగలేదు... అంటూ పెద్దయన పిల్లాడి వైపు చూస్తూ చెప్పిన సంధర్బం... ఓ జ్ఞాపకం... కిష్.. కిష్ మంటూ విజిల్స్ వేసే ఆంధ్రా సోడా... జిల్ జిల్ సోడా... తెలుగోడికి తప్ప దేవుడికి కూడా తెలియదు దీని మహిమ. మండుటెండలో ఒక్క గుక్క తాగితే చాలు హిమాలయమంతా చల్లదనం గుండెల్లో... అందరూ ఎంతో ఇష్టంగా తాగే ఆసోడా కాలక్రమంలో తన ప్రభావాన్ని కోల్పోయింది. రకరకాల సాఫ్ట్ డ్రింక్ ల పుణ్యమా అని సోడా దాదాపుగా కనుమరుగవుతుంది. ఒకప్పుడు ప్రతి ఒక్కరి గొంతుల్లో చల్లటి చుక్కలను వేసిన సోడా బుడ్డిపై లిప్రజాజ్యోతిలి ప్రత్యేక కథనం..

- -రూ.10 పైసల ప్రస్థానం నుంచి రూ. 10 వరకు
- -సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో కాలగమనంలో సోడా
- -ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో రుచులతో మార్కెట్ లోకి

### -కొత్తరకం సోడాలు మార్కెట్ లోకి వచ్చిన వైనం...!

ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:

కిష్.. కిష్... కిష్ మంటూ విజిల్స్ వేసిన సోడాబుడ్డి ఇప్పుడు చరిత్రగా మారిపోయింది. ఆంధ్రా సోడాబుడ్డి అని ముద్దుగా పిలిపించుకుంటున్నా కనిపించకుండా పోతుంది. మారుతున్న రోజులు ఎన్నో మార్పులు ఆవిష్కరిస్తున్నాయి. సోడాల్లో వచ్చిన నయా మార్పు ఆంధ్రా బుడ్డికి లేదు.

**10 పైసల ప్రస్థానం**

గోలి సోడా ప్రస్థానం రూ. పది పైసల నుండి ప్రారంభమైంది. ఇలా పైసల నుంచి రూపాయలకు చేరింది. ప్రస్తుతం గోలీ సోడా ధర రూ.10కి చేరింది. అదే నిమ్మకాయ సోడా మాత్రం రూ.15 కార్క్ సోడాలు వచ్చిన తరువాత గోలీ సోడాలను నమ్ముకున్న వారి జీవితాలు



నామరూపాలు లేకుండా చేసింది. నువ్వు విజిలేస్తే ఆంధ్రా సోడా బుడ్డీ... అని ఓ వ్యక్తి వేసే ఈలను సోడాబుడ్డితో పోల్చారు సినీ గేయ రచయిత. సోడాబుడ్డికి ఉన్న క్రేజ్ ను ఆయన ఇలా వర్ణించారు. ఎన్నో తరాలకు ఓ ఔషధంలా పనిచేసిన గోలి సోడా గలగల ఎగిరిపోయాయి. నాడు ఇంటికి బంధువులొచ్చినా.. స్నేహితులొచ్చినా... గ్లాసు నీళ్ల కాదు... బడ్డీ కోట్టులో నుండి గోలి సోడా బుడ్డి తెప్పించి ఇచ్చేవారు. కార్క్ సోడాలు మార్కెట్ లోకి వచ్చిన తర్వాత గోలి సోడా రూపం ముక్కలైపోయింది. సీనియర్ సిటిజన్లు నలుగురు కలిస్తే ముచ్చటించుకునే వస్తువుగా మారిపోయింది. కొత్త గోలి సోడాల ఛాయలు ఇప్పుడు కనిపించడం ఎన్నో గండాలను ఎదుర్కొంటున్నాయి. సోడా బుడ్డిలను శుభ్రం చేసి, నీళ్ల పోసి, గ్యాస్ పట్టి కిళ్ళి కొట్టులకు సరఫరా చేసే వారికి ఒక కేస్ (24 సీసాలు) కు రూ.5 వస్తుంది. ఇలాంటి కేస్ లు వందల సంఖ్యలో వేస్తే గాని రూ.8 నుండి రూ. 10 వేల వరకు ఆదాయం వచ్చేది. గోలి సోడాలను నమ్ముకున్న వారికి ఆనందమైనా, ఆదాయమైనా మూణ్ణాల్లే.. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మాత్రమే చేతినిండా పని ఉంటుంది. వర్షాకాలం, శీతాకాలంలో అప్పులు చేసి సంసారాలను నడుపుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**డ్రింక్ ల వెల్లువతో..**

విభిన్న సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో గోలి సోడాల వాడకం క్రమేణా తగ్గింది. కానీ దాని క్రేజ్ మాత్రం ఇప్పటికీ తగ్గలేదు. నాటి గోలి సోడా కనుమరుగైనా.. ఇప్పుడు అక్కడక్కడా సరికొత్త రుచులతో దర్శనమిస్తుంది. సాఫ్ట్ డ్రింక్ ను కలర్ ఫుల్ గా సీసాల్లో నింపి ఆకర్షణీయంగా మార్కెట్ లోకి రావడంతో యువత వాటి వైపు మొగ్గు చూపుతుంది. ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో ఈ 5 రుచుల్లో ఇప్పుడు సోడాలు లభిస్తున్నాయి. అయితే సాఫ్ట్ డ్రింక్ లు ఆరోగ్యానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**పాత రోజుల్లో**

పాత తరం వారికి గోలి సోడా ఒకప్పటి దాహం తీర్చే డ్రింక్ సోడా....



కొట్టులేని ఊరు, గ్రామం, పట్టణం అప్పట్లో ఉండేది కాదన్నది పాత తరం వారికి తెలిసిందే. ఇంటికి చుట్టాలు వచ్చినా,పెళ్లి సంబంధాలు వచ్చినా మర్యాద కోసం ముందుగా గోలి సోడానే వారి చేతికందించేవారంటే అదిశయోక్తి కాదు. సినిమా థియేటర్లలో సైతం అప్పట్లో గోలి సోడా విక్రయాలు జరిగేవి. సినిమాల్లో ప్రత్యేకంగా గోలి సోడా మీద నాటి సినీ కవులు ప్రత్యేకంగా పాటలు రాసి జనంలోకి తీసుకెళ్లారంటే గోలి సోడాకు ఎంత క్రేజ్ ఉందో ఇప్పటి తరం తెలుసుకోవచ్చు. సోడా.. సోడా ఆంధ్ర సోడా... గోలి సోడా.. జిల్ జిల్ సోడా... అంటూ సినిమాలో హాస్యనటుడు పద్మనాభం మీద చిత్రీకరించిన పాట అప్పట్లో ఆంధ్రాలో మారుమోగింది.

**సినిమాల్లోనూ...**

కూల్ డ్రింక్ గానే కాకుండా సినిమాల్లో ఫైట్స్ కు ఆయుదంగా కూడా చాలాకాలం గోలి సోడా కనిపించింది. గోలి సోడాను పైకి విసిరేసి... రాళ్లతో కొట్టి బద్దలు కొట్టడం వంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో కనిపించేవి. గోలీ సోడాను ఒంటి చేతితో ఓపెన్ చేయడం కూడా హీరోయిజాన్ని ఎలివేట్ చేసే సన్నివేశాలుగా ఉండేవి. కొన్నేళ్ల క్రితం వచ్చిన బన్నీ, సింహాద్రి వంటి సినిమాల్లో కూడా గోలి సోడా ప్రస్తావన ఉంది. అయితే ప్రస్తుతం పల్లె పల్లెకు విస్తరిస్తున్న కూల్ డ్రింక్ సంస్కృతి కారణంగా గోలి సోడా బండ్లు తగ్గిపోయాయి. గోలి సోడాకు డిమాండ్ తగ్గిపోయింది. అయినా ఇప్పటికీ ఎన్నో బహుళ జాతీయ కంపెనీల పోటీని తట్టుకుంటూ తన గమనాన్ని చాటుకుంటుంది. గోలి సోడా ఇప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లినా, సోడా గ్యాస్ కనిపిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం అస్తిత్వం కోసం పోరాడుతున్న గోలి సోడా ట్రెండ్ కు తగ్గట్టుగా తనకు తాను మార్చుకుంటుంది. కొత్త రుచులను కలుపుకుంటూ కాలాన్ని గెలుచుకుంటూ ముందుకు సాగుతుంది. కార్పొరేట్ కల్చర్ కు తగ్గట్టుగా గోలి సోడా ఇమేజ్ ను వాడుకుంటూ కొన్ని కూల్ డ్రింక్ బ్రాండ్ లు కూడా ఆ పేరుతో శీతల పానియాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. కానీ ఒరిజినల్ ముందు ఈ బ్రాండ్ లన్నీ వెల్వెలబోతున్నాయనేది వాస్తవం..

## శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికార ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి :

పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు . సోమవారం కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల , లక్ష్మీదేవిపల్లి మండలం



శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నందు శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి ఫారం 12, ఫారం 12-ఏలను శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కేంద్రాలలో అందచేస్తున్నట్లు చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది అదే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే వారు ఈడిని తీసుకోవడం ద్వారా (ఎన్నికలు విధులు ధృవీకరణ పత్రం) ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం 12ఏలను అందచేయాలని చెప్పారు. ఓటు ఉన్న పార్లమెంటు నియోజకవర్గం కాకుండా మరొక నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే అటువంటి వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫారం నెంబరు 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈవియంకు వివిప్యాట్లు అనుసంధానం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని సిబ్బంది ఇట్టి విషయంలో పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్లు వివరాలను ప్రిసైడింగ్ అధికారులు 17 సి ద్వారాను, రిజిష్టర్ ఆప్ ఓటర్సు వివరాలను 17-ఏ ద్వారాను అందచేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో ఈడిసి ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న ఓటరు వివరాలను కూడా నమోదు చేయాలని చెప్పారు. విధులు కేటాయించబడిన సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యారా లేదా అన్ని వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని వారిపై ఎన్నికల సంఘ నియమ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయు రోజున సిబ్బందికి చెక్లిస్టును అందచేయాలని అట్టి చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తీసుకునేటపుడు పరిశీలన చేయడానికి సులభతరమవుతుందన్నారు. ఈ రోజున నిర్వహిస్తున్న మొదటి శిక్షణా కార్యక్రమానికి కొత్తగూడెం నకు 277 మంది, అశ్వారావుపేటకు 282 మంది, ఇల్లందునకు 240 మంది, పినపాకకు 270 మంది భద్రాచలంనకు 210 మంది మొత్తం 1279 మందికి గాను 90 మంది గై హాజరు అయినారు. వారికీ షోకాజ్ నోటీసులు జరిచేయావల్సింది గా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. గతంలో విధులు నిర్వహించిన అనుభవం సిబ్బందికి ఉన్నదని, అందువలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో కొత్తగూడెం ఏ ఆర్ ఓ మధు, ఇల్లందు ఏ ఆర్ ఓ కాశయ్య,భూమి మరియు కొలతలు శాఖ ఏ డి కుసుమ కుమారి, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ రావు, ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, సుజాతానగర్ తహసీల్దార్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల సమస్యల కోసం కృషి.

### టీజీపిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరకాల విజయ్ కుమార్.

ముదిగొండ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)

గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం టిజిపిఎ కృషి చేస్తుందని,తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఎ) రాష్ట్ర ఉపాధ్యక్షులు వరకాల విజయకుమార్ అన్నారు. టిజిపిఎ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ముదిగొండలో



సోమవారం గురుకుల పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థుల సంక్షేమం,విద్యారంగ సమస్యల సాధనకు పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ పర్యవేక్షణ చేస్తుందన్నారు.అనంతరం టిజిపిఎ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో టిజిపిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యాతాకుల ఈదయ్య,జిల్లా ఇన్చార్జి కోటా లోకేష్,టిజిపిఎ సభ్యులు కట్టకూరి సురేష్,కట్టకూరి శ్రీను,కట్టకూరి ఉమారావు, బలంతు వీరబాబు,ఇరుకు వెంకటేశ్వర్లు,ఇరుకు ఉపేందర్,తుడుము నాగేశ్వరరావు,కొమ్ము రవి, ఉసికల ఉపేందర్,వడ్డే నరసయ్య,దోమల అశోక్, దోమల అనూష,కొమ్ము బేబీ తదితరులు పాల్గొన్నారు.

## సత్సంగం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

### చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై.

కారేపల్లి,ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి:

సత్సంగాలతో నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతమైన జీవన విధానం లభిస్తుందని కారేపల్లి ఎస్సై రాజారాం అన్నారు.మండల కేంద్రమైన



కారేపల్లి బస్టాండ్ సెంటర్లో పెద్దమ్మ తల్లి సత్సంగం ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సత్సంగం ఏర్పాటు చేయడం గ్రామాలకు మంచి పరిణామం అని పేర్కొన్నారు. సత్సంగాలతో నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతమైన జీవన విధానం లభిస్తుందన్నారు.ఎండాకాలంలో మండల కేంద్రానికి అనేకమంది ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర ఏర్పాటు నిర్ణయం అభినందించదగ్గ విషయం అన్నారు.సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సత్సంగం సభ్యులు మైలవరపు సాయి భరత్,చిన్ని శ్రీనివాసరావు,సూర్యదేవర వెంకటేశ్వర్లు, చౌడవరపు రమేష్,ఓరుగంటి రాజు,చిరునోముల రామారావు, ఎర్ర చక్రపాణి,తురక నారాయణ,చిరునోముల మధుబాబు,కంచి రమేష్,పేర్ని వెంకటేశ్వర్లు, మైలవరపు లావణ్య,ఓరుగంటి మాధవిలత, చౌడవరపు కవిత,మంజులబుబ్, గిరి,పూజారి మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్బి రోడ్డుపై గుంతలు పూడ్చివేత

కారేపల్లి,ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల సినిమా హాల్ సెంటర్లో ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న గుంతలను సోమవారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ ఆధ్వర్యంలో పూడ్పించారు.ఇటీవల ప్రధాన రహదారిపై ఆర్అండ్బి రోడ్డుకి కింది భాగంలో ఉన్న నీటి పైపులు పగలడంతో మంచినీరు వృధాగా ప్రధాన రహదారి వెంట ప్రవహిస్తుండడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్ర,పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మరమ్మతులను చేపట్టారు.ఈ గుంతలతో వాహదారులకు ఇబ్బంది కలగకుండా టోనీ వీటిని పూర్తిస్థాయిలో పూర్తి చేశారు.



## జ్ఞానవాపీ ప్రాంగణంలో పూజలు చేసుకోవచ్చు

మొదటిపేజీ తరువాయి..

కాశీ విశ్వనాథ ఆలయ ధర్మకర్తలు సమాధానం ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కోరింది. జ్ఞానవాపి ప్రాంగణంలోని దక్షిణ సెల్లార్‌లో పూజకు అనుమతిని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ చేసిన అభ్యర్థనపై జూలైలో తుది తీర్పు ఇస్తామని స్పష్టం చేసింది. జనవరి 31న వారణాసి కోర్టు జ్ఞానవాపి దక్షిణ సెల్లార్ అయిన 'వ్యాస్ జీ కా తెహా□నా'లో హిందూ పక్షం ప్రార్థనలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. జనవరి 31 నాటి ఉత్తర్వులను ముస్లిం పక్షం సవాలు చేయడంతో



ఫిబ్రవరిలో అలహాబాద్ హైకోర్టు వారణాసి కోర్టు తీర్పును సమర్థించింది. జ్ఞానవాపి మసీదు దక్షిణ సెల్లార్‌లో హిందువులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించిన వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ముస్లింలు దాఖలు చేసిన ఈ అప్పీల్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. హిందువులు సెల్లార్‌లో ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతిస్తూ జనవరి 31న వారణాసి కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను ఫిబ్రవరి 26న అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ, 'వ్యాస్ జీ కా తెహా□నా' లోపల ఆరాధన ఆచారాలను నిలిపివేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 1993లో తీసుకున్న నిర్ణయం "చట్టవిరుద్ధం" అని హైకోర్టు గమనించింది. అనేక మంది హిందూ కార్యకర్తలు వివాదాస్పద జ్ఞానవాపి మసీదు స్థలంలో గతంలో ఉన్న దేవాలయాన్ని 17వ శతాబ్దంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాల మేరకు కూల్చివేశారని సవాలు చేశారు. కాగా ఈ వాదనను ముస్లింలు తిరస్కరించారు.

## 30 ప్రాంతాలకు చైనా పేర్లు

మొదటిపేజీ తరువాయి..

30 ప్రాంతాలకు పేర్లు పెట్టినట్లు ఇటీవల ఆ దేశ అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ కథనం ప్రచురించింది. చైనా తమవిగా పేర్కొన్న వాటిలో 11 నివాసిత ప్రాంతాలు ఉన్నాయి. 12 పర్వతాలు, 4 నదులు, సరస్సు, పర్వత మార్గం, మరో భూభాగం తమవేనని ఆ కథనంలో పేర్కొంది. ఆ 30 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, పిన్ యిన్ భాషల్లో పేర్లు పెట్టిందని తెలుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ లోని జాంగ్ నన్ ప్రాంతంపై చైనా ఎప్పటి నుంచో కన్నేసింది. ఈ క్రమంలోనే డ్రాగన్ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జాంగ్ నన్ లో 30 ప్రాంతాలకు పేర్లు పెట్టింది. మే 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశంలో భాగమని డ్రాగన్ చాలాకాలంగా వితండవాదం చేస్తోంది. ఈ క్రమంలో ఆ భూభాగాన్ని జాంగ్‌నన్ గా పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్ లోని ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడం ఇది నాలుగోసారి. 2017లో 6 ప్రాంతాలకు, 2021లో 15 ప్రాంతాలకు, 2023 ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టుకుంది. అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా వ్యవహార శైలిపై భారత్ అభ్యంతరం తెలిపింది. వాస్తవాలను ఎవరూ మార్చలేరని స్పష్టం చేసింది. పేర్లు పెట్టుకున్న మాత్రాన ఆ ప్రాంతాలు చైనాకి చెందవని తేల్చిచెప్పింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో అంతర్భాగమని కుండబద్దలు కొట్టింది. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్ లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఈ పర్యటనపైనా చైనా అభ్యంతరం తెలిపింది. ఆ సమయంలో కూడా చైనాకు భారత్ ధీటుగా బదులిచ్చింది.



## ఇమ్రాన్‌ఖాన్‌కు బెయిల్ మంజూరు

మొదటిపేజీ తరువాయి..

రద్దు చేసింది. ఈ కేసులో విధించిన 14 ఏళ్ల శిక్షను ఇమ్రాన్ ఖాన్ దంపతులు పాకిస్థాన్ హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పాకిస్థానీ హైకోర్టు చీఫ్ జస్టిస్ అమర్ ఫరూఖ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఆ శిక్షను తాత్కాలికంగా నిలిపివేస్తూ బెయిల్‌ను మంజూరు చేసింది. దేశ సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జనవరి 31న ఇస్లామాబాద్ అకౌంటబిలిటీ కోర్టు ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీకి శిక్ష విధించింది. దీంతో.. పదేళ్లపాటు రాజకీయాలకు దూరం అయ్యారు. ఆ ఇద్దరికీ 787 మిలియన్ల జరిమానా కూడా విధించారు. తోషాఖానా కేసులో తదుపరి విచారణ ఈద్ వేడుకల తర్వాత ఉంటుందని ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అమీర్ ఫరూక్ తెలిపారు. మరోవైపు.. ఈ కేసులో తన భార్యకు ఎలాంటి సంబంధం లేదని, ఆమెను అనవసరంగా ఈ ఊబిలోకి లాగుతున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. ఇమ్రాన్ ఖాన్ పాకిస్తాన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఖరీదైన బహుమతులు అమ్ముకున్నారని ఆరోపణలు వచ్చాయి.



# సాగర్ కొట్లాట.. సాగు,తాగు నీరు లేకుండా చేస్తోంది

- ఒక్కో ప్రాంతంగా ఎండిపోతున్న బోర్లు
- తగ్గిన భూమి నీటి నిల్వల శాతం
- కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ నిర్వాకం అందులో సగభాగం
- నియంత్రణ శాఖల లోపమే నేడు శాపం.
- అపార్ట్మెంట్ల వల్లే నీటి కొరత.. బోర్ వెల్స్ డిమాండ్లు.

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 1,ప్రజాజ్యోతి.

సాగర్ కాల్వలలో నీరు లేక చుట్టు పక్కల ప్రాంతలతో పాటు చాలా పలు ప్రాంతాల వారికి బోర్లు ఎండిపోయి వేసవి కాలం ముందే తాగు, సాగు నీటి కొరత తీవ్రత పెరిగింది. ఇదే పరిస్తితి మరో నెలరోజులు ఉంటే ఖమ్మం గుమ్మం నీటి కొరతతో కొట్టుమిట్టాడే పరిస్తితి నెలకొంది.

తెలంగాణా రాష్ట్రంలో వందల కిలొమీటర్ల పరిధిలో ప్రవహించే నాగార్జునా సాగర్ నీరు గత ప్రభుత్వ సమయంలో వివాదాస్పదమైనప్పటి నించీ సాగర్ కెనాల్స్ కి నీరు లేక తాగు, సాగు నీటికి గృహాలు, పంట పొలాలకి భూగర్భ జల శాతాన్ని పెంచుతూ నీటి ఎద్దడి లేకుండా చేసిన సాగర్ నీటి విలువ ఈరోజు తెలియపరుస్తుందా అంటే అవుననే



చెప్పవచ్చు. గత కొంత కాలంగా సాగర్ నీరు రాకపోవడంతో సాగర్ కెనాల్ పరిసర ప్రాంతాలుగా ఉన్న ఇళ్ళు, పంటపొలాలకి నీరు లేక బోర్లు సైతం ఎండిపోయిన పరిస్తితి నెలకొన్నది. దాదాపు అన్ని చోట్ల ఒక్కో ప్రాంతంగా బోర్లు ఎండిపోతున్నాయి. వేసవి కాలం సమీపిస్తుండటంతో నీటి కొరత ఇప్పటికే స్పష్టంగా కనపడటం మొదలయ్యింది. బోర్లు ఎండిపోవడంతో పాటు మిషన్ భగీరథ నీరు రోజు విడిచి రోజు వస్తుండటంతో నీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి తవ్వకంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడం వల్లనే నగరంలో నీటి కొరత ఏర్పడుతుందని ఇష్టా రాజ్యంగా బోర్లు ఎంత లోతుకైనా తవ్వుకునే విధానం వల్లనే భవిష్యత్తులో మరింతగా సమస్య ఎక్కు అయ్యేందుకు అవకాశం ఉ ఒదనేది ప్రజల వాదన.

అపార్ట్ మెంట్ల వారు ఇష్టారీతిన బోర్లు వేయడం వందల కొద్దీ లోతులకి తవ్వంచడం వల్లనే నగరంలో దాదాపు అపార్ట్ మెంట్ చుట్టూ ఉన్న బోర్లు ఎండిపోవడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. కార్పోరేషన్ వారు ఇళ్ళకి అనుమతులు ఇచ్చే ముందే ఎఆర్ ఎస్ ఆర్టిఫిషయల్ రీచార్జి సిస్టం. (ఇంకుడు గుంతలు నిర్మాణం ) అనే దాని ప్రకారం ఇల్లు నిర్మిస్తూ దానికి సంబంధించిన చోటు వద్ద వారు ఫోటోలు దిగి వీరికి ఇచ్చిన తరువాతనే మిగిలిన అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అవేవీ పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇల్లుల మంజూరు వల్ల సగం పైగా నీరు వృధాగా పోతున్నది. వేస్టేజ్, వర్షపు నీరు సైతం మురుగు కాల్వల ద్వారా బయటకి వెళ్ళడం వల్ల ఆ ఇంటివారు బోర్లలో నీరు ఎండిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికైనా ఇళ్ళు మంజూరు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే కోరి ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లేనని రిటైర్డ్ అధికారులు తెలుపుతున్నారు. బోర్ వెల్స్ అన్ని అనుమతులతో బోర్ల మిషన్ల రన్ చేయాలి కొన్నింటికి వారు విరుద్దంగా నడుపుతున్నా అడిగే వారు లేకపోయే సరికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. బోర్లు వేసేందుకు ఫీట్ కి తొంబై, వంద చొప్పున తీసుకొంటూ ఆపై కేసింగ్ పైపులకి మరో రేట్ల విషయంలో అదుపు లేకుండా ఇష్టారీతిన చెప్పండంపై కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బోర్లు వేసుకోవాలంటే సామాన్యుడికి చుక్కలు కనిపిస్తున్నాయి, నీటి ఎద్దడిని అధిగమించే ప్రణాళికలు రూపొందిస్తూ అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

## కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి

మొదటిపేజీ తరువాయి..

బ్యాంకు ఖాతాలు ఎందుకు అని హేళన చేశారన్నారు. ప్రస్తుతం పేదలు దాదాపు రూ. 2 లక్షల కోట్లు పొదుపు చేశారు. గతంలో నిరర్ధక ఆస్తులు చాలా ఉండేవి. బిజెపి ప్రభుత్వం వచ్చాక 55 కోట్ల కొత్త బ్యాంకు ఖాతాలు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ హయాంలో ద్రవ్యోల్బణం 12శాతానికి పైగా ఉండేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు



అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ హకరించలేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రి, కొడుకులతోనే తెలంగాణ నాశనమయిందని వ్యాఖ్యలు చేశారు.

కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్యాన్జక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలు నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

విమర్శస్తూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న కేసీఆర్ అన్ని అబద్దాలే మాట్లాడారని మండిపడ్డారు.




గాంధీ భవన్‌లో ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు. పోలీస్ శాఖను ఎక్కువ మిస్ యూజ్ చేసింది కేసీఆరే అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్‌గా ఉండాలని ఇప్పుడు కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కరువు వచ్చింది బీఆర్ఎస్ పాలనలోనే అని... దాన్ని సమర్థవంతంగా డీల్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రైతులకు పంట బీమా కల్పించలేదని.. .దేశంలో పంట బీమా కల్పించని ఏకైక సర్కార్ బీఆర్ఎస్ దేనని విమర్శించారు. వరదలు, కరువుతో పంట నష్టపోతే.. ఒకటి రెండు చోట్లకు వెళ్లి కేసీఆర్ డ్రామా చేశాడని.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. మైక్ పనిచేయకుంటే కరెంట్ పోయిందంటూ కేసీఆర్ అబద్దాలు మాట్లాడారని.. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. 24 గంటల పవర్ పాలసీని కొనసాగిస్తున్నాం.. రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని స్పష్టం చేశారు.కాళేశ్వరం గురించి మాట్లాడటానికి కేసీఆర్‌కు సిగ్గుండాలి. తలదించుకోవాలి.. ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని చెప్పారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పిందే కేసీఆర్ అని నిప్పులు చెరిగారు. కేసీఆర్, జగన్ దోస్తీతో తెలంగాణకు అన్యాయం జరిగిందని.. కృష్ణా నుంచి జగన్ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా కేసీఆర్ నోరు మెదపలేదని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఏపీకి ఎక్కువ నీళ్లు తరలి వెళ్లాయన్నారు. కేసీఆర్ భయాందోళనలో ఉ న్నాడు.. అందుకే పొలం బాట పట్టారని చెప్పారు. కేసీఆర్ పొంకనాలకు పోయి పార్టీని నాశనం చేశాడని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలోనే కుప్పకూలిందని.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇన్ని మాటలు మాట్లాడుతున్న కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పంట బీమా ఎందుకు కల్పించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారు. దేశంలో పంట బీమా కల్పించని ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్సేనని ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనుమరుగుకావడం ఖాయమని జోస్యం చెప్పారు. 24 గంటల పవర్ పాలసీ కొనసాగిస్తున్నామని, నిమిషం పవర్ కట్స్ ఎక్కడా లేవన్నారు. తెలంగాణ రైతాంగం, ఇరిగేషన్‌ను సర్వనాశనం చేసి వ్యక్తి కెసిఆర్ అని, అందుకు ఆయన సిగ్గుపడాలి, తలదించుకోవాలి, తెలంగాణ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ రంగాన్ని కెసిఆర్ నాశనం చేయడంతో పాటు దోపిడీ చేశారని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం గురించి మాట్లాడేందుకు కెసిఆర్‌కు సిగ్గుండాలని, కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని, కళ్ల ముందే కాళేశ్వరం కుంగినా మాట్లాడటం మూర్ఖత్వం కిందకు వస్తుందని ఉత్తమ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్దమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరన్నారు. పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని బీఆర్ఎస్ చీఫ్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ – జగన్ కలిసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారని ఆరోపించారు.

## విచారణ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా వేసింది. గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు



కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్. అరుణ్ పిళ్ళై స్టేట్మెంట్ లోని అంశాలను కోర్టులో ప్రస్తావించారు. 9 స్టేట్మెంట్ లు ఒకరకంగా ఉంటే.. పదో రిప్లే పూర్తి విరుద్దంగా ఉందన్నారు. 18నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీటులో నిందితురాలిగా కవిత పేరు లేదన్నారు సింఘ్వీ. ఈడీ విచారణకు సహకరించినా కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. కవితకు వ్యతిరేకంగా బుచ్చిబాబు స్టేట్మెంట్ ఫస్ట్ లో ఉన్నా.. ఆ తర్వాత ఇతర వాగ్మూలాలు భిన్నంగా ఉన్నాయన్నారు సింఘ్వీ. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు.

ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో కేజ్రీని సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. విచారణకు ఆప్‌నేత సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు ఆయనను జైలుకు తరలించనున్నారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టయి తిహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్‌కు భారీ ఊరట..

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఐటీ విభాగం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఎన్నికలు ముగిసే వరకు కాంగ్రెస్ పార్టీపై బలవంతపు చర్యలకు దిగబోం అని కోర్టులో తుషార్ మెహతా తెలిపారు. అయితే ఈ కేసులో తమకు ఎటువంటి ముందస్తు ఉత్తర్వులు జారీ చేయకుండానే నోటీసులు ఇచ్చారని కాంగ్రెస్ తరఫు నేత వివేక్ తంఖా ఆరోపించారు.2017-2018 నుంచి 2020-2021 అసెస్ మెంట్ సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీతో కలిపి మొత్తం రూ.1,823 కోట్లు చెల్లించాలని ఐటీ శాఖ కాంగ్రెస్ పార్టీకి నోటీసులు పంపింది. దీంతో పాటుగా ఆదివారం రూ.1,744 కోట్లు కట్టాలని కాంగ్రెస్ పార్టీకి ఐటీ శాఖ మరో నోటీసును పంపింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.